సమగ్ర కథనాలు, ఈ పేపర్ కోసం స్కాన్ చేయండి

శుక్రవారం
FRIDAY
29.11.2024
సంచిక: 101
సంపుటి: 16
వెల రూ.6.00
పేజీలు: 8
PAGES: 8
హైదరాబాద్
HYDERABAD

ఋషి

ధర్మం కోసం అక్షర తపస్సు తెలుగు దినపత్రిక

శ్రీకృష్ణుడి మాట

ఆశించడం మానేసినప్పుడే నీకు నిజమైన శాంతి దొరుకుతుంది.

ముహూర్తం

శుక్రవారం శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు కార్తీక మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:32 సూర్యాస్తమయం - సా. 5:36 తిథిజి త్రయోదశి ఉ. 8:39 వరకు సంస్కృత వారం భృగు వాసరః నక్షత్రం స్వాతి ఉ. 10:10 వరకు యోగం శోభన సా. 4:28 వరకు కరణం వనిజ ఉ. 8:39 వరకు విష్టి రా. 9:35 వరకు వర్జ్యం సా. 4:25 నుండి సా. 6:11 వరకు దుర్ముహూర్తం ఉ. 8:45 నుండి ఉ. 9:29 వరకు మ. 12:26 నుండి మ. 1:10 వరకు రాహుకాలం ఉ. 10:41 నుండి మ. 12:04 వరకు యమగండం మ. 2:50 నుండి సా. 4:13 వరకు గుళికాకాలం ఉ. 7:55 నుండి ఉ. 9:18 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:56 నుండి తె. 5:44 వరకు అమృత ఘడియలు రా. 2:56 నుండి తె. 4:41 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:42 నుండి మ. 12:26 వరకు గమనిక: "o" అనగా మరుసటి రోజున

Published From HYDERABAD || www.rhushinews.com facebook: rhushinews twitter: rhushinews instagram: rhushinews

నేడు దీక్షా దివస్

తెలంగాణభవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు

బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష తెలంగాణా ఉద్యమాన్ని కీలకమలుపు తిప్పిందని చెప్పారు. తెలంగాణ ప్రాంతంలోని అన్ని పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ రాష్ట్రం రావాలి.. తెలంగాణ రాష్ట్రం కావాలని నినదించడం జరిగిందని గుర్తు చేశారు. అటువంటి దీక్షా దివస్‌ను అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నయన్నారు. 2



మూడు, నాలుగు నెలల్లో కొత్త ప్రభుత్వం ?

బీజేపీలోకి ప్రభుత్వ పెద్దల్లో నం.1, నం.2 ?

వెంటే పలువురు ఎమ్మెల్యేలు, అనుచరగణం

రాష్ట్ర అధికార, ఢిల్లీ వర్గాల్లో జోరుగా చర్చలు!

అన్నీ వదంతులేనంటున్న విశ్లేషకులు

తెలంగాణ రాజకీయాల్లో ఏమి మార్పులు?

తెలంగాణ రాజకీయాలు అంటే ఎప్పుడూ హీటెక్కించేవే. తెలంగాణ ఉద్యమం మొదలు.. పదేళ్ల బీఆర్ఎస్ సర్కారులో.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా రాజకీయాలు రంజుగా సాగుతుంటాయి. ఈ రాజకీయాలు మరో మూడు నెలల్లో మరింత రంజుగా మారే అవకాశం ఉందని జోరుగా చర్చ జరుగుతోంది. మరో మూడు, నాలుగు నెలల్లో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్న దానిపైనే ఆ చర్చంతా.

హైదరాబాద్, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి) : నిజంగానే మూడు, నాలుగు నెలల్లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాబోతోందా? తెలంగాణలో నిజంగానే అధికారం చేంజ్ కాబోతోందా? అంటే.. కొన్ని వర్గాల్లో అలాంటి గుసగుసలే వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వంలో పెద్దలుగా ఉన్న నంబర్ వన్, నంబర్ టు కలిసే త్వరలో బీజేపీలో చేరబోతున్నారని ఆ గుసగుసల సారాంశం. ముఖ్యంగా ప్రభుత్వ అధికార వర్గాల్లో ఇలాంటి చర్చ జరగడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. నంబర్ 1, నంబర్ 2 తోపాటు వారి మద్దతుదారులు, అనుచరగణం అంతా కలిసి కాషాయ తరువాయి 2 వ పేజీలో...

కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ

విభజన హామీకి కేంద్రం పచ్చజెండా

ప్రస్తుత వ్యాగన్ ఫ్యాక్టరీ అప్‌గ్రేడ్.. దక్షిణ మధ్య రైల్వేకు రైల్వే బోర్డు లేఖ

మరో విభజన హామీకి కేంద్రం ఓకే చెప్పింది. ఉమ్మడి వరంగల్ జిల్లా వాసులు ఎదురుచూస్తున్న కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి పచ్చజెండా ఊపింది. కాజీపేటలో రైల్వే తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది. ఇప్పటి వరకు ఉన్న వ్యాగన్ ఫ్యాక్టరీని అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే జీఎంకు రైల్వే బోర్డు లేఖ రాసింది.

హైదరాబాద్, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి) : వాస్తవానికి ఏపీ విభజన చట్టం-2014లో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. అయితే 2023లో వ్యాగన్ ఫ్యాక్టరీ ఇస్తామని ప్రకటన చేసింది. తాజాగా.. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేయడం గమనార్హం. గతంలోనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం గతంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం 150 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. అయితే, దేశంలో ఎక్కడా కోచ్ ఫ్యాక్టరీలు అవసరమే లేదని 2017లో కేంద్రం తెలిపింది. అయితే.. 2018లో మహారాష్ట్రలోని లాతూర్‌లో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి రూ.625 కోట్లు కేటాయించింది. మహారాష్ట్రకు ఓ నీతి.. తెలంగాణకు ఓ నీతి.. ఇలా ద్వంద్వ వైఖరి ప్రదర్శించడంతో తెలంగాణ సర్కారు కేంద్రంపై ఒత్తిడి తెచ్చింది. దాంతో 2023లో వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని చెప్పింది. దానికి ప్రధాని మోదీ భూమిపూజ కూడా చేశారు. 2025లో దీన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దానికి రూ.521 కోట్లు కేటాయించారు. ప్రస్తుతం పనులు కూడా చురుగ్గా సాగుతున్నాయి. అయితే, ఇప్పుడు కోచ్ ఫ్యాక్టరీయే రానుండటంతో సుమారు 60 వేల తరువాయి 2 వ పేజీలో...

'అయ్యప్ప' డ్రైవర్లకు బ్రీత్ అనలైజర్ టెస్ట్

స్వాములను అవమానించడమేనన్న డ్రైవర్లు

తొర్రురు ఆర్టీసీ మేనేజర్‌పై ఆగ్రహం

ఆర్టీసీ సిబ్బంది చర్యలపై స్వాముల నిరసన

2

హాస్టళ్ల తనిఖీ

స్కూళ్లు పిల్లల ఆహారంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

కలెక్టర్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు || ఫుడ్‌పాయిజన్‌పై టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు

హైదరాబాద్, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అంచించాలని సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తరచూ స్కూళ్లు, గురుకులాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో ఆహార కల్తీకి బాధ్యులైనవారి వేటు వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల స్కూళ్లలో ఉన్న విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి తరువాయి 2 వ పేజీలో...

2

మరోసారి ఢిల్లీకి సీఎం రేవంత్

నేడు ఏఐసీసీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

పదో తరగతిలో 100 మార్కుల పరీక్షలు

2

ఇంటర్నల్ మార్కుల విధానం రద్దు

2024-25 విద్యా సంవత్సరం నుంచే అమలు

ఉత్తర్వులు జారీచేసిన తెలంగాణ విద్యాశాఖ

రైతు భరోసాకు ఎగనామం

- రుణమాఫీ పేరుతో పంగనామాలు
- పంటల కొనుగోళ్లకు శరగోపం
- ధాన్యానికి రూ.500 బోనస్ ఎగవేత
- దిలావర్‌పూర్‌లో దమనకాండ
- రామన్నపేటను రావణకాష్టం చేసింది
- లగచర్ల రైతులను జైలుపాలు చేసింది
- కాంగ్రెస్ ఏమీ చేసిందని రైతు పండుగ?
- అల్లుడి కళ్లలో ఆనందం చూసినందుకా?
- కాంగ్రెస్ రైతు పండుగపై కేటీఆర్ ఆగ్రహం

3

మేనిఫెస్టోలో ప్రగల్భాలు.. అమలులో శూన్యం

సూళ్లన్నీ రేవంత్ పాలనలో అయోమయం

విద్యార్థులకు పురుగులన్నం: హరీశ్‌రావు

3

ఋషి దినపత్రిక కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా పనిచేయుటకు మండలాల వారీగా విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్న యువకులు 9666711515 నంబర్‌కు వాట్సాప్ ద్వారా,
rhushinews@gmail.com
మెయిల్‌కు బయో డేటా పంపగలరు.

పాఠశాలలు, హాస్టళ్ల తనిఖీ

మొదటి పేజీ తరువాయి

చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్య మంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృ హాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సం బంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉ ద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉ పాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉ ద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఫుడ్‌పాయిజన్‌పై టాస్క్‌ఫోర్స్

రాష్ట్రంలోని గురుకులాల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం

స్పందించింది. బీఆర్ఎస్ పోరాటానికి తలొగ్గిన రేవంత్ సర్కార్.. ఫుడ్ పాయిజన్ కేసులకు సంబంధించి కారణాలను తేల్చేందుకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. టాస్క్‌ఫోర్స్ కమిటీలో ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారి ఉండనున్నారు. వీళ్లు గురుకులాలు, హాస్టళ్లు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లోని ఆహార భద్రతను పర్యవేక్షించనున్నారు. ఫుడ్ పాయిజన్ జరిగినప్పుడు కారణాలు తేల్చి, బాధ్యులను గుర్తించనున్నారు. టాస్క్‌ఫోర్స్‌తో పాటు రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీలో హెడ్ మాస్టర్, ఇద్దరు పాఠశాల సిబ్బంది ఉండనున్నారు. ఈ కమిటీ వంట చేసే ముందు కిచెన్‌ను పరిశీలించి పరిశుభ్రతను నిర్ధారించాల్సి ఉంటుంది. అలాగే ఫుడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు భోజనం రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలి. ఈ మేరకు ఫేడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

విద్యార్థులకు నాణ్యత లేని భోజనం

గురుకుల సిబ్బందికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చివాట్లు.. అల్లీపూర్ గురుకులంలో ఆకస్మిక తనిఖీలు

హైదరాబాద్,నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): రాష్ట్రంలోని గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనల నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గురుకులాన్ని గురువారం మధ్యాహ్నం సందర్శించారు. ప్రభుత్వం నుంచి బిల్లులు తీసుకుంటున్నప్పుడు.. విద్యార్థులకు సరిపడా భోజనం ఎందుకు పెట్టడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఆ గురుకులంలో ఉండే విద్యార్థులకు రెండు గిన్నెల నిండా అన్నం వండితే సరిపోతుంది.. కానీ ఒకే గిన్నెలో అన్నం మాత్రమే ఎందుకు వండుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నం ఉడకలేదని, నీళ్ల పప్పు, నీళ్ల చారు ఎందుకు వడ్డిస్తున్నారని ప్రశ్నించారు. మెనూ ప్రకారం వారంలో రెండు రోజులు విద్యార్థులకు నాన్ వెజ్ పెట్టాల్సి ఉండగా, నెలలో ఒకే రోజు నాన్ వెజ్ పెడుతున్నారని తెలిసి గురుకుల సిబ్బందిపై జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులంలోని విద్యార్థుల కోసం 30 లీటర్ల పెరుగు వాడాల్సి ఉండగా, కేవలం ఆరు లీటర్ల పెరుగుతో సరిపెట్టడంపైనా సిబ్బందిని నిలదీశారు. వారానికి ఐదు కోడి గుడ్లు ఇవ్వడం లేదని విద్యార్థులు చెప్పడంతో.. దానిపైనా గురుకుల సిబ్బందిని జీవన్ రెడ్డి నిలదీశారు. తన పరిశీలనలో వెల్లడైన సమస్యలను కలెక్టర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తానని ఆయన స్పష్టం చేశారు.

నేడు దీక్షా దివస్

తెలంగాణభవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు

హైదరాబాద్, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను త్యాగం చేసేందుకు సిద్దపడ్డ గొప్ప నాయకుడు కేసీఆర్ అని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శు క్రవారం దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించే కార్యక్రమం ఏర్పాట్లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, దీక్ష దివస్ హైదరాబాద్ జిల్లా ఇంచార్జి ఇంచార్జి పొన్నాల లక్ష్మయ్య, సికింద్రాబాద్, అంబర్ పేట, ముషీరాబాద్ ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాజీమంత్రులు శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, నాంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాల ఇంచార్జిలు ఆనంద్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష తెలంగాణా ఉద్యమాన్ని కీలకమలుపు తిప్పిందని చెప్పారు. తెలంగాణ ప్రాంతంలోని అన్ని పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ రాష్ట్రం రావాలి.. తెలంగాణ రాష్ట్రం కావాలని నినదించడం జరిగిందని గుర్తు చేశారు. అటువంటి దీక్షా దివస్‌ను అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని అన్ని నియోజకవర్గాల నుండి బైక్‌లపై ర్యాలీగా బసవ తారకం హాస్పిటల్ సర్కిల్ వరకు చేరుకుంటారని, అక్కడి నుండి పాదయాత్రగా తెలంగాణ భవన్‌కు చేరుకోనున్నట్లు చెప్పారు. తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు, కేసీఆర్ ఉద్యమ నేపథ్యాన్ని వివరించేలా ప్రత్యేకంగా రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించడం జరుగుతుందని, అనంతరం సభ నిర్వహణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ

మొదటి పేజీ తరువాయి

మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుంది.

దక్షిణ మధ్య రైల్వే గేట్‌వేగా కాజీపేట

ఆంధ్రప్రదేశ్‌తో పోల్చితే తెలంగాణలో రైల్వే కనెక్టివిటీ తక్కువ. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కొత్త రైల్వే లైన్ల కోసం అనేక ప్రతిపాదనలు వెళ్లాయి. అందులో భాగంగా కాజీపేటను దక్షిణ మధ్య రైల్వేకు గేట్‌వేగా డివిజన్‌ను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ వచ్చింది. వాస్తవానికి కాజీపేట, వరంగల్ స్టేషన్ల నుంచి సుమారు 200 గూడ్స్, ప్యాసింజర్ రైళ్లు నడుస్తున్నాయి. బొగ్గు రవాణా కూడా కాజీపేట మీది నుంచే జరుగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌బీ సికింద్రాబాద్ రైల్వే డివిజన్లు మాత్రమే ఉ న్నాయి. ఆ రెండు పక్కపక్కనే ఉండటం గమనార్హం.

కోచ్ ఫ్యాక్టరీ డిమాండ్ 1969 నుంచే

1969 ఉద్యమ కాలం నుంచే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ డిమాండ్ ఉంది. ఆ కాలంలోనే ఉద్యమకారులు కోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాడారు. తర్వాత కాలంలో తెలంగాణకు కేటాయించిన కోచ్ ఫ్యాక్టరీని పంజాబ్‌కు తరలించారు. దాంతో నిరాశే ఎదురైంది. ఎట్టకేలకు విభజన చట్టంలో హామీ ఇచ్చి.. తాజాగా నెరవేర్చింది కేంద్రం.

తెలంగాణ రాజకీయాల్లో మార్పులు?

మొదటి పేజీ తరువాయి

కండువా కప్పుకోబోతున్నారని, మూకుమ్మడిగా హస్తం పార్టీకి గుడ్‌బై చెప్తారని చర్చ జరుగుతున్నట్లు సమాచారం. ఇదే జరిగితే వచ్చే మూడు, నాలుగు నెలల్లో తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయం అని.. బీజేపీ సిగలో మరో రాష్ట్రం చేరుతుందని చర్చించుకున్నట్లు తెలుస్తోంది.

అన్నీ వందతులే..!

ప్రస్తుతం ప్రభుత్వ మార్పు చర్చ సెన్సేషన్‌గా మారగా.. అవన్నీ వదంతులేనని రాజకీయ విశ్లేషకులు కొట్టిపారేస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం భేషుగ్గా ఉ ందని, ఇప్పటికిప్పుడు ఆ ప్రభుత్వానికి వచ్చిన నష్టమేమీ లేదని స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్ అధిష్ఠానంతో ఇక్కడి ప్రభుత్వ పెద్దల బంధం ధృడంగా ఉందని.. అలాంటప్పుడు పార్టీ మారాల్సిన అవసరం, అగత్యం ఎవరికీ లేదని తేల్చిచెప్తున్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం కూలిపోయేందుకు ఎలాంటి సమస్యలు కూడా లేవని అంటున్నారు. ఏదేమైనా అధికార, రాజకీయ వర్గాల్లో ప్రభుత్వం మారుతుందన్న చర్చ ఎలా ప్రారంభమైందనే అనుమానాలు తలెత్తుతున్నాయి. దీనికి ముమ్ముందు జరగబోయే పరిస్థితులే సమాధానం చెప్పాలి.

'అయ్యప్ప' డ్రైవర్లకు బ్రీత్ అనలైజర్ టెస్ట్

స్వాములను అవమానించడమేనన్న డ్రైవర్లు

తొర్రురు ఆర్టీసీ మేనేజర్‌పై ఆగ్రహం

ఆర్టీసీ సిబ్బంది చర్యలపై స్వాముల నిరసన

తొర్రూర్, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి) : మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో అయ్యప్ప మాల వేసుకున్న డ్రైవర్లకు బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయడం వివాదానికి దారితీసింది. డిపో మేనేజర్ చర్యలను నిరసిస్తూ అయ్యప్ప స్వాములు ఆందోళన చేపట్టారు. హిందువుల మనోభావాలు దెబ్బతిస్తున్న ఆర్టీసీ సిబ్బందిని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. మాలలో ఉన్నవారు తాగుతారా? ఇది తమ మనోభావాలను దెబ్బతీయటమేనని డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయ్యప్ప స్వాములకు బ్రీత్ టెస్టులు ఎందుకు చేస్తున్నారని అడిగినందుకు ఆర్టీసీ డిపో మేనేజర్ దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. టెస్ట్ చేసి తిరుతాం అంటూ విజిలెన్స్ కానిస్టేబుల్స్ సైతం తమతో దురుసుగా ప్రవర్తించారని వెల్లడించారు.



పదో తరగతిలో 100 మార్కుల పరీక్షలు

2024-25 విద్యా సంవత్సరం నుంచే అమలు. . ఉత్తర్వులు జారీచేసిన తెలంగాణ విద్యాశాఖ

హైదరాబాద్,నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): రాష్ట్రంలోని పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు జరిగాయి. ఇకపై పదో తరగతి పరీక్షలను 100 మార్కులకే నిర్వహించనున్నారు. ప్రస్తుతం పదో తరగతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈసారి ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది. ఇకపై 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఈ నూతన విధానం అమల్లోకి వస్తుందని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

సర్వేలో సీఎం వివరాలు నమోదు

హైదరాబాద్, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి వివరాలు నమోదు చేయించుకున్నారు. ఎన్యుమరేటర్‌లు, అధికారులు ఆయన వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వే పురోగతిపై సీఎం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి స్పందన ఎలా ఉందని ఆరా తీశారు. హైదరాబాద్ పరిధిలో వీవీఐపీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు కచ్చితంగా సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. వీలైనంత త్వరగా కుల సర్వే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

మరోసారి ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

నేడు ఏఐసీసీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

హైదరాబాద్,నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ నెల 29న ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశానికి ఏఐసీసీ పెద్దలు, పార్టీ అగ్రనేతలు, కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు, ముఖ్యనేతలు హాజరు కానున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరు కానున్నారు. ఇందుకోసం ఆయన ఢిల్లీకి వెళ్తున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి దామోదర రాజనర్సింహ కూడా ఈ సమావేశానికి హాజరవుతున్నారు.

మూసీ ప్రాజెక్టు రియల్ ఎస్టేట్ వ్యాపారం: హరీశ్

హైదరాబాద్, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): ప్రజలు, పార్లమెంటును సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ మంత్రి రేవంత్ రెడ్డే అని తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి సంతకంతోనే పార్లమెంటుకు సమాధానం వెళ్తుందని పేర్కొన్నారు. అంటే ఆయనకు తెలిసి కూడా కేంద్రానికి తప్పుదు సమాచారం అందించారని మండిపడ్డారు. కొత్తగా ఇండ్లను కూల్చబోమని అంటున్నారని.. మరి కూల్చిన వాటి సంగతేంటని ప్రశ్నించారు. వాళ్లు అనుభవించిన క్షోభ సంగతి ఏంటని నిలదీశారు. హైడ్రా పేరిట పేదల ఇండ్లను కూల్చారని హరీశ్‌రావు తెలిపారు. చిన్న పాప పుస్తకాలు తెచ్చుకుంటా అంటే ఊరుకోకుండా.. ఇండ్లు కూల్చేశారని.. దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. పరిహారం ఇచ్చినా సరే వారు పడిన బాధ పోదని అన్నారు. కట్టుబట్టలతో ఇండ్ల నుంచి బయటకు గెంటేశారని.. మూసీ విషయంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. కూలిన ఇండ్లకు నష్టపరిహారం ఎలా చెల్లిస్తావని ప్రశ్నించారు. దుందుడుకు చర్యలతో పేదల ఉసురు తీసుకుంటున్నావని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. రాష్ట్రం పరువు తీస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిహారం ఇచ్చేవరకు ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వదిలిపెట్టదని స్పష్టం చేశారు. 280 కుటుంబాల ఇండ్లను కూల్చేసినమని అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఓల్డ్ మలక్‌పేట శంకర్‌నగర్‌లో ఒక ఇంట్లో 16 కుటుంబాలు ఉ ంటున్నాయని తెలిపారు. ఆ ఇల్లు కూల్చేసి, కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తే వాళ్లు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. మానవత్వంతో ఇండ్లు ఇస్తున్నామని పార్లమెంటుకు చెప్పారని.. మానవత్వంతో కాదు.. హక్కుగా ఇవ్వాలని చెప్పారు. ఇల్లు పొందడం నిర్వాసితుల రాజ్యాంగ హక్కు అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో సోనియా గాంధీని బలి దేవత అన్నాడని.. ఇప్పుడు తల్లి అంటున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. నిజంగా ఆమె మీద గౌరవం ఉంటే సోనియా గాంధీ తెచ్చిన భూసేకరణ చట్టం 2013ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మూసీ బాధితులకు పరిహారం విషయంలో పార్లమెంటుకు చెప్పిన అంశాలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. ఎక్కడికి రావాలో ముఖ్యమంత్రి చెప్పాలని సవాలు విసిరారు. బుల్డోజర్ ఎక్కించి చంపుతా, తొక్కుతా అంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం కాదని హరీశ్‌రావు అన్నారు. దీనికి ఎక్కడికి రావాలన్నా సిద్ధమేనని బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. టీవీ చానల్‌కు వెళ్దామా.. సచివాలయానికి రావాలా అని అడిగారు. అఖిలపక్ష సమావేశం పెట్టాలని కేటీఆర్ చెప్పారని.. తాను కూడా చెప్పానని గుర్తుచేశారు. అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టలేదని నిలదీశారు. పార్లమెంటును తప్పుదోవ పట్టిస్తున్నావని.. సోనియాగాంధీని తప్పుదోవ పట్టిస్తున్నావని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. మూసీ పునరుజ్జీవానికి తాము వ్యతిరేకం కాదని హరీశ్‌రావు తెలిపారు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. మూసీ ముసుగులో రాష్ట్ర ప్రభుత్వ నిధులు కొల్లగొట్టడానికి వ్యతిరేకమని చెప్పారు. మూసీ ప్రాజెక్టు ప్రారంభించిందే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు.

ఇథనాల్ పరిశ్రమకు
అనుమతులు ఎవరిచ్చారు?

దిలావర్‌పూర్‌కు వస్తే తేల్చుకుందాం రా..
కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్

హైదరాబాద్,నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్‌కు రావాలని, ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారో అక్కడే తేల్చుకుందామన్నారు. అన్ని అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనని ఆరోపించారు. కేటీఆర్ ఎక్కడెక్కడో తిరగడం వృథా అని, ఆందోళన జరుగుతున్న ప్రాంతానికే వెళ్దామన్నారు. ఎవరు అనుమతులు ఇచ్చారో అక్కడే తేల్చుదామన్నారు. సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడు తూ... ఇథనాల్ కంపెనీకి గత ప్రభుత్వం అనుమతులిచ్చే నాటికి కంపెనీ డైరెక్టర్‌గా తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు తలసాని సాయి ఉన్నట్లు తెలిపారు. ఇథనాల్ కంపెనీ మరో డైరెక్టర్‌గా పుట్టా సుధాకర్ తనయుడు ఉన్నట్లు చెప్పారు. పుట్టా సుధాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకులని గుర్తు చేశారు. గతంలో గ్రామసభను నిర్వహించకుండానే ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. దిలావర్‌పూర్‌కు వచ్చేందుకు కేటీఆర్ సిద్ధమా? కాదా? చెప్పాలన్నారు. హాస్టళ్లలో వరుసగా జరుగుతున్న సంఘటనల వెనుక కుట్ర ఉందని భావిస్తున్నట్లు చెప్పారు. కుట్రలపై విచారణ జరిపి కుట్రదారులను బయట పెడతామని హెచ్చరించారు. కుట్రలకు పాల్పడే అధికారులపై క్రిమినల్ చర్యలు పెడతామన్నారు. అవసరమైతే అధికారులను సర్వీసుల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాలను ఆధారాలతో బయటపెడతామన్నారు. హాస్టళ్లలోని ఘటనల వెనుక తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు.

ఇథనాల్ కంపెనీతో సంబంధం లేదు: తలసాని

హైదరాబాద్, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ప్రతిపాదించిన ఇథనాల్ కంపెనీకి, తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తమకు వాటాలున్నాయని మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షుడు అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు వాటాలున్నాయని నిరూపిస్తే వాళ్లకే రాసిస్తానని చెప్పారు. ఇథనాల్ కంపెనీ వద్దని అక్కడి గ్రామస్తులు ధర్నాలు చేస్తున్నారని, దానిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాజమండ్రి దగ్గర ఒక డిస్టిలరీస్ కంపెనీలో 8 మంది డైరెక్టర్లలో ఒకరిగా నా కుమారుడు ఉన్నారని, 2016లోనే దానికి రాజీనామా చేశాడన్నారు. అదే ఏడాది ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఏపీలో ఒప్పందం కుదిరిందని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నారని తెలిపారు. పాత పేపర్ పట్టుకుని తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇథనాల్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. దానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వమే అనుమతి ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమన్నారు. లగచర్లలో కేటీఆర్ కుట్ర చేశారని ప్రభుత్వం ఆరోపణలు చేసిందన్నారు. రాష్ట్రంలో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయిందని, రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో వున్నారని చెప్పారు. శుక్రవారం అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ నిర్వహిస్తామని తలసాని చెప్పారు. రేపు ఉదయం నిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు బసవతారకం కేన్సర్ హాస్పిటల్ నుంచి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ దీక్షా దివస్ నిర్వహిస్తామని వెల్లడించారు. వేల మంది గులాబీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.

మేనిఫెస్టోలో ప్రగల్భాలు.. అమలులో శూన్యం

సూళ్లన్నీ రేవంత్ పాలనలో అయోమయం
విద్యార్థులకు పురుగులన్నం: హరీశ్‌రావు

హైదరాబాద్, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): ప్రతి చిన్న గ్రామానికి ప్రైమరీ స్కూల్, ప్రతి రెవెన్యూ గ్రామానికి అప్పర్ ప్రైమరీ స్కూల్, హైస్కూల్ ఏర్పాటు చేస్తామని అభయహస్తం మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రగల్భాలు పలికారని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం కాకముందే జీరో స్కూల్ పేరిట 1,899 స్కూల్‌లు, 10 మందిలోపు విద్యార్థులు 4,314 స్కూళ్లు మొత్తం కలిపి 6,213 స్కూల్స్‌ని శాశ్వతం గా మూసి వేసే ప్రణాళికలో భాగంగానే ఆ స్కూల్లో పనిచేసే 5,741 మంది టీచర్లను బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం 7,289 కోట్లతో మన ఊరు మన బడి, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం సన్న బియ్యంతో పౌష్టిక ఆహారం అందించారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ సర్కారు వచ్చీ రాగానే సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం రద్దు చేయడం, మన ఊరు మన బడి ప్రోగ్రాం కొనసాగించకపోవడం, పురుగులన్నం, విషాహారంతో మధ్యాహ్న భోజనం వల్ల ప్రభుత్వ పాఠశాల పరపతి తగ్గి ఎన్‌రోల్‌మెంట్ తగ్గుతోందని పేర్కొన్నారు. ఒక్క సంవత్సరం లోనే 6,213 ప్రభుత్వ స్కూల్స్ మూత పడే దుస్థితికి రేవంత్ సర్కారు దిగజార్చిందని మండిపడ్డారు.

పార్టీ మార్పుపై ఆదేశాలు ఇవ్వలేం

తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు
కేపీ పాల్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

హైదరాబాద్, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): పార్టీలు మారిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అసెంబ్లీ నిర్ణయాల్లో జోక్యం చేసుకోకుండా, తీర్మానాల్లో ఓటు వేయకుండా ఆదేశించాలని తన పిటిషన్ లో పాల్ కోరారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు పార్టీలు మారితే ప్రజల్లో నమ్మకం పోతుందని చెప్పారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోతే పార్టీలు మారడం సహజమైపోతుందని తెలిపారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు... పిటిషన్ ను కొట్టివేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం ప్రస్తుతం అసెంబ్లీ స్పీకర్ పరిధిలో ఉందని హైకోర్టు తెలిపింది. ఈ అంశంపై తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఇటీవల వెలువరించిన తీర్పులో పేర్కొన్నామని చెప్పింది. స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే సదరు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించలేమని స్పష్టం చేసింది.

దివ్యాంగులకు త్వరలోనే 6,000 పింఛన్

బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ భర్తీ చేస్తాం: మంత్రి సీతక్క

హైదరాబాద్, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రి సీతక్క తాజాగా పెన్షన్‌కి సంబంధించి కీలక ప్రకటన చేశారు. దివ్యాంగుల పింఛన్‌ని త్వరలోనే రూ.6,000కి పెంచుతామని అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన దివ్యాంగుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పింఛన్ పెంపుపై ఆమె మాట్లాడారు. అలాగే దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ నింపుతామని అన్నారు. పెన్షన్ పెంపు అనేది ఒక్క దివ్యాంగులకు మాత్రమే ఉండదు. పెంచితే.. అన్ని రకాల పింఛను దారులకూ పెంపు ఉంటుంది. ఆ రకంగా చూస్తే వృద్ధులు, బీడీ కార్మికులు ఇలా అందరికీ పెంపు వర్తిస్తుంది. అందువల్ల పెన్షన్ పెంపు అనేది ఇప్పుడు కీలక అంశంగా మారింది. పెంపు ఎప్పుడో మంత్రి క్లారిటీ ఇవ్వలేదు. అతి త్వరలో అన్నారు. అది ఎప్పుడో మాత్రం చెప్పలేదు. డిసెంబర్‌లో పెంపు ఉండే అవకాశాలు లేవు. ఎందుకంటే.. మిగిలిన రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకాలకు ఇచ్చేందుకే డబ్బు లేదు. అలాంటప్పుడు పెన్షన్ పెంపు డిసెంబర్‌లో ఉండటం కష్టమే. మరి జనవరి నుంచి ఇస్తారా అనేది చూడాలి. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతుంది. అందువల్ల జనవరి నుంచి పెన్షన్ పెంచితే, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు అవుతుంది. పెంచకపోతే మాత్రం పెన్షన్ దారులను మోసం చేసినట్లే అవుతుంది. అందుకే.. పెంపు ఎప్పుడా అని వారు ఎదురుచూస్తున్నారు. ఏపీలో కూటమి పార్టీలు ఎన్నికల్లో మాట ఇచ్చినట్లుగానే పెన్షన్లను పెంచాయి. కూటమి ప్రభుత్వం జూన్‌లో అధికారంలోకి వచ్చినా, పెన్షన్లను మాత్రం ఏప్రిల్ నుంచే పెంచింది. దాంతో ఏపీలో పెన్షనర్లు ఆనందం వ్యక్తం చేశారు.

మరో 3 లక్షల మందికి త్వరలో రుణమాఫీ

ఈనెల 30న ఖాతాల్లోకి డబ్బులు: మంత్రి తుమ్మల

హైదరాబాద్,నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): రుణమాఫీ కాని వారిని డబ్బులు జమ చేయటంపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. బుధవారం షాద్ నగర్ లో మాట్లాడిన ఆయన పలు కారణాలతో రుణమాఫీ జరగని 3 లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీన మహబూబ్ నగర్ లో జరగనున్న రైతుపండగ సందర్భంగా డబ్బులు జమ చేస్తామని ప్రకటన చేశారు.రుణమాఫీకి రూ.18 వేల కోట్లు ఖర్చు చేశామని.. మిగతా రైతులకు కూడా అందజేస్తామని తెలిపారు. కుటుంబ నిర్ధారణ ప్రక్రియకు సమయం తీసుకోవటంతో పలువురు రైతులకు మాఫీ కాలేదని చెప్పారు. వ్యవసాయ శాఖాధికారులు గత 3 నెలలుగా రైతుల వివరాలు సేకరించారని తప్పులను సరిచేశారని వివరించారు.వీరందరికీ ఈనెల 30వ తేదీన డబ్బులు చేస్తామని స్పష్టం చేశారు.

రైతు భరోసాకు ఎగనామం

రుణమాఫీ పేరుతో పంగనామాలు.. పంటల కొనుగోళ్లకు శరగోపం

ధాన్యానికి రూ.500 బోనస్ ఎగవేత
దిలావర్‌పూర్‌లో దమనకాండ
రామన్నపేటను రావణకాష్టం చేసింది
లగచర్ల రైతులను జైలుపాలు చేసింది
కాంగ్రెస్ ఏమీ చేసిందని రైతు పండుగ?
అల్లుడి కళ్ళలో ఆనందం చూసినందుకా?
కాంగ్రెస్ రైతు పండుగపై కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చెయ్యలేదని బీఆర్ఎస్ లబోదిబోమంటుంటే.. కాంగ్రెస్ మాత్రం రైతు పండుగను 3 రోజులు చేసేందుకు భారీ ప్లాన్ వేసింది. లక్షల మంది రైతుల్ని మహబూబ్‌నగర్ జిల్లాకి తరలించబోతోంది. ఇదే బీఆర్ఎస్‌కి నచ్చట్లేదు. రైతులకు కాంగ్రెస్ సర్కార్ ఏమీ చెయ్యకపోగా, రైతు పండుగ చెయ్యడమేంటని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు.ఇలాంటి అంశాలపై తరచూ ట్వీట్లు పెట్టే కేటీఆర్.. తాజాగా మరోసారి అదే చేశారు. ఓ భారీ ట్వీట్ పెట్టారు.. అందులో.. "సిగ్గు లేదా జీడిగింజా అంటే – నల్లగున్నా నాకేం సిగ్గు అన్నదంట! రైతు భరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో పంగనామాలు పెట్టి, పంటల కొనుగోళ్లకు శరగోపం పెట్టి, ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగ్గొట్టి, దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించి, రామన్నపేటను రావణకాష్టం చేసి, లగచర్ల రైతులను జైలుపాలు చేసి, అల్లుడి కళ్ళలో ఆనందం చూసినందుకా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "రైతు పండుగలా ? పండుగలు మీకు, పస్తులు రైతులకు, చెప్పింది బారానా, చేసింది చారానా, కల్లాల్లో ధాన్యం పోసి, కళ్లల్లో వత్తులు వేసుకొని, కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులు. నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేపట్టకపోవడంతో, అడ్డికి పావుశేరు లెక్కన దళారులకు అమ్ముకుంటున్నారు" అని కేటీఆర్ ఫైర్ అయ్యారు.

మీ పోరాటాలకు నా సెల్యూట్ : కేటీఆర్

హైదరాబాద్,నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కొనసాగుతున్న ప్రజల నిరసనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ క్రమంలో తెలంగాణకు చెందిన పలువురు మహిళల పోరాటానికి సంబంధించిన ఫొటోలను షేర్ చేశారు. వారే తనకు స్ఫూర్తి అంటూ రాసుకొచ్చారు. సమక్క సారక్కలు.. మొక్కవోని ధైర్యంతో ముందుకురుకుతున్న ఐలమ్మలని పేర్కొన్నారు. అలుపెరగని పోరాటం చేస్తున్న రుద్రమ్మలన్నారు. మీ స్ఫూర్తికి సెల్యూట్ చేస్తున్నానని పేర్కొన్నారు. మెరుగైన తెలంగాణ కోసం సోదరుడిగా మీ పోరాటానికి అండగా ఉంటానని ట్వీట్ చేశారు.

అబద్ధానికి అంగీ..లాగు వేస్తే అది కాంగ్రెస్ ప్రభుత్వం

విజయోత్సవాలు దేనికి చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. సిగ్గు లేదా జీడిగింజా అంటే.. నల్లగున్న నాకేం సిగ్గు అన్నదంట అనేచందంగా కాంగ్రెస్ సర్కార్ తీరు ఉందని ఫైరయ్యారు. రైతు భరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో పంగనామాలు పెట్టారని, పంటల కొనుగోళ్లకు శరగోపం పెట్టి, ధాన్యానికి క్వింటాలుకు 500 బోనస్ ఎగ్గొట్టిందని ఆరోపించారు. దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించి, రామన్న పేటను రావణకాష్టం చేసి లగచర్ల రైతులను జైలుపాలు చేసి అల్లుడి కళ్లలో ఆనందం చూసినందుకా అని నిలదీశారు. అబద్ధానికి అంగీ, లాగు తొడిగితే అది కాంగ్రెస్ సర్కార్ అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు.

కమలం, కాంగ్రెస్ కలిసి పనిచేస్తున్నాయ్

రాజకీయ లబ్ధి కోసం కమలం, కాంగ్రెస్ నేతలు కలిసికట్టుగా పనిచేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఎన్ని అరాచకాలు జరిగినా ఒక్కరూ నోరు మెదపరని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ చేతిలో కమలం జాగ్రత్తగా ఉందంటూ ఎద్దేవా చేశారు. చీకటి రాజకీయ ప్రయోజనాల కోసం 'చేతి' కలుపుతూ చోటేభాయ్ కోసం కలిసి పని చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదగాలని, అంతా కలసికట్టుగా పనిచేయాలని ప్రధాని మోదీ ఆ పార్టీ ఎంపీలకు సూచించిన విషయం తెలిసిందే. ప్రధాని వ్యాఖ్యలపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'కలిసికట్టుగానే పని చేస్తున్నారు మీ కమలంనేతలు. కాంగ్రెస్ నేతలతో కలిసిపోయి మరీ పని చేస్తున్నారు. చోటేభాయ్ కు వ్యూహకర్తగా.. కాంగ్రెస్ కట్టర్ కార్యకర్తలుగా విశ్రమించకుండా పని చేస్తున్నారు. చీకటి రాజకీయ ప్రయోజనాల కోసం 'చేతి' కలుపుతూ చోటే భాయ్ కోసం కలిసి పని చేస్తున్నారు. ఎన్ని అరాచకాలు జరిగినా ఒక్కరూ నోరుమెదపరు. రేవంత్ మీద ఈగ వాలకుండా కాపాడుకుంటారు. హైడ్రా మంచిదంటారు, మూసి కావాలంటారు, ఏమన్నా అంటే నిద్ర నటిస్తారు. పిల్లలు చనిపోయినా, రైతు గుండె పగిలినా, గిరిజనులను చెరపట్టినా.. చప్పట్లు కొడతారు. తెలంగాణలో వారి చేతిలోనే కమలం ఉంది.. జాగ్రత్తగా.. భద్రంగా!' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

ధరణి దరఖాస్తుల పరిష్కానికి చర్యలు

అదనపు కలెక్టర్, ఆర్డీవో స్థాయిల్లో పరిష్కారం
భూపరిపాలన విభాగం మార్గదర్శకాలు జారీ

హైదరాబాద్,నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో పరిష్కారం కావాల్సిన ధరణి సమస్యల కోసం సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ సర్క్యులర్ జారీ చేశారు. ధరణి కమిటీ సూచనల మేరకు మార్గదర్శకాలను జారీ చేసినట్లు భూపరిపాలన విభాగం చీఫ్ కమిషనర్ వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన సీసీఎల్ఏ ఇచ్చిన సర్క్యులర్‌కు లోబడి ఈ సమస్యలను పరిష్కారం చేయాలని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ స్థాయిలో మ్యూటేషన్, పట్టాదార్ పాస్ బుక్స్, నాలా కన్వర్షన్, పట్టాదారు పాస్ పుస్తకంలో సవరణలు తదితరాలు ఉన్నట్లు వివరించారు. అందులో పట్టాదారు పాస్ పుస్తకంలో పేరు మార్చేటప్పుడు కచ్చితంగా మార్గదర్శకాలను అనుసరించాలన్నారు.తహసీల్దార్ దరఖాస్తులను పరిశీలన చేసి ఆర్డీవోకు పంపాల్సి ఉంటుంది. అదేవిధంగా ఎమ్మార్వో దగ్గర నుంచి వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అదనపు కలెక్టర్‌కు ఆర్డీవో అప్‌లోడ్ చేయాలని సూచించారు. తహసీల్దార్, ఆర్డీవోల పరిశీలన తరువాత తనకు వచ్చిన ధరఖాస్తులను సంపూర్ణంగా పరిశీలించి ఆమోదం తెలియచేయడంకాని, తిరస్కరించడం కానీ చేయాలని స్పష్టం చేశారు.అయితే దరఖాస్తు తిరస్కరణ చేసినట్లయితే ఏ కారణం చేత చేస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. ఆర్డీవో స్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలకు సంబంధించిన పెండింగ్ నాళా, డిజిటల్ సైన్ తదితర వాటిని పరిష్కారం చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆ సర్క్యులర్‌లో అధికారులకు సూచించారు.

మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపకల్పన
గద్దెల ప్రాంగణం విస్తరణకు చర్యలు
రహదారుల అభివృద్ధికి ప్రణాళిక
17.50 కోట్లు కేటాయింపునకు అడుగులు
గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు సుముఖత
మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

హైదరాబాద్,నవంబర్ 28(ఋషి ప్రతినిధి): మేడారం.. ఎన్నో ప్రత్యేకతలు కలిగిన వన దేవతల క్షేత్రం. రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో వనం కిక్కిరిసిపోతుంది. ఇటీవల నిత్యం వేలాది మంది భక్తులు దర్శనానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపొందిచనుంది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర.. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర. రెండేళ్లకోసారి జరిగే ఈ వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తులు వచ్చేవారు. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడారం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని నిర్ణయించింది. 4 దశాబ్దాల కిందట దాతలు నిర్మించిన గద్దెల ప్రాంగణమే ఇప్పటికీ అందుబాటులో ఉంది. జాతరకు ముందు అప్పుడప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. కానీ శాశ్వతంగా అభివృద్ధి చేయడం లేదు. గద్దెల ప్రాంగణం వద్ద ఎలాంటి మార్పులు చేయకపోవడంతో.. జాతర సమయంలో భక్తుల నియంత్రణ కు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఇప్పటికే మేడారం వెళ్లే రహదారుల అభివృద్ధికి రూ.17.50 కోట్లు, గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు 3.50 కోట్లు మంజూరు చేసి.. పనులు చేపట్టారు.తాజాగా.. వన దేవతల గద్దెల ప్రాంగణంలో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందినట్లు అధికారులు చెబుతున్నారు.సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొనేందుకు పస్రా, చింతల్, కొండాయి, తాడ్వాయి మీదుగా మేడారంలో ప్రవేశించి.. గద్దెల ప్రాంగణానికి చేరుకొనేందుకు వీలుగా రోడ్ల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.అమ్మవార్ల గద్దెల ప్రాంగణానికి చేరుకున్న తర్వాత.. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విశ్రాంతి, ప్రశాంత దర్శనం రెండో ప్రాధాన్యతగా పనులు చేపట్టనున్నారు.దాదాపు ఎకరం స్థలంలో దేవతల గద్దెలు, ప్రాంగణం ఉంది. దీంతో భక్తుల దర్శనానికి గంటలకొద్దీ సమయం పడుతోంది. రాబోయే రోజుల్లో అన్నిరకాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. అయితే.. హడావుడిగా కాకుండా ప్రణాళికబద్ధంగా నిర్మించేందుకు మాస్టర్‌ప్లాన్ సిద్ధమవుతోం ది. .మేడారం అభివృద్ధిపై మంత్రి సీతక్క స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇటీవల అధికారులతో సమీక్షించారు. గద్దెల ప్రాంగణం, మేడారం రోడ్ల విస్తరణకు శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. దేవతల దర్శనం, సౌకర్యాల కల్పనతో మేడారానికి మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. మంత్రి సీతక్క ఆదేశాలతో మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి సిద్ధంగా ఉన్నామని అధికారులు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రైవేటు ఏజెన్సీ సేవలను వినియోగించుకోవాలని దేవాదాయశాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపారు. వాటికి అనుమతి రాగానే మాస్టర్ ప్లాన్ తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు.

తెలంగాణపై తుపాన్ ఎఫెక్ట్

రాష్ట్రంలో 3 రోజులు భారీ వర్షాలు..!
పలు జిల్లాలకు ఐఎండీ ఎల్లో హెచ్చరికలు

హైదరాబాద్,నవంబర్ 28 : తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. నేటినుంచి పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని అంచనా వేసింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. నైరుతి బంగాళాఖాతంలోని తీవ్రవాయుగుండం నెమ్మదిగా కదులుతుంది. గడిచిన 6 గంటల్లో గంటకు 2 కిమీ వేగంతో కదులుతుందని ఐఎండీ తెలిపింది. చెన్నైకి 480 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది.రాగల 12 గంటల్లో శ్రీలంక తీరాన్ని దాటి ఉత్తర-వాయువ్య దిశగా పయనమవుతుందని అంచనా వేసింది.ఉదయంలోపు తుపానుగా మారే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. శనివారం (నవంబర్ 30వ తేదీ) ఉదయం ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల సమీపంలో కారైకాల్ మరియు మహాబలిపురం మధ్య తీవ్ర వాయుగుండంగా తీరం దాటే అవకాశం ఉందని తాజా బులెటిన్ లో పేర్కొంది. ఈ ప్రభావంతో 3 రోజులు ఏపీలోని దక్షిణకోస్తాలో అక్కడక్కడ భారీ వర్షాలు,రాయలసీమలో శుక్ర,శనివారాల్లోఅక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలినచోట్ల విస్తారంగా తేలికపాటి-మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.శనివారం దక్షిణకోస్తా,రాయలసీమలో కొన్నిచోట్ల భారీ-అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.మరోవైపు తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. తుఫాన్ ప్రభావంతో రేపట్నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉంది. నేడు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక నవంబర్ 30వ తేదీన కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. డిసెంబర్ 1వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.డిసెంబర్ 2వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జగనాం, సిద్ధిపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. మళ్లీ డిసెంబర్ 3,4 తేదీల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎలాంటి హెచ్చరికలు లేవని ఐఎండీ వివరించింది.

ఎఫ్‌బీఐ ఛార్జిషీట్‌లో నా పేరు లేదు

లంచం ఆఫర్ చేసినట్టు ఎక్కడైనా ఉందా

నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు

అదానీని చాలాసార్లు కలిశా..

చంద్రబాబు నాకు సన్మానం చేయాలి

రాష్ట్రంలో అదానీకి చాలా ప్రాజెక్ట్‌లు ఉన్నాయి

అదానీతో భేటీకి, విద్యుత్ ఒప్పందాలకు సంబంధం లేదు

తప్పుడు ఆరోపణలపై పరువు నష్టం దావా వేస్తా

నా పరువు ప్రతిష్ఠలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారు

తప్పుడు ప్రచారం చేసిన వారికి లీగల్ నోటీసులు ఇస్తాం

అమెరికాలో పెట్టిన కేసు గురించి నాకు తెలియదు

బైడెన్ పేరు ఉంటే ఆయనను అడుగుతారా?

అదానీ వ్యవహారంపై వైఎస్ జగన్ వివరణ

అమరావతి, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): ఆంధ్రా రాజకీయాల్ని కుదిపేస్తున్న అదానీ వ్యవహారంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తొలిసారి స్పందించారు. తాడేపల్లి నివాసంలో మీడియాతో మాట్లాడిన జగన్.. చాలా అంశాలపై స్పష్టత ఇచ్చారు. ఎఫ్‌బీఐ ఛార్జిషీట్‌లో తన పేరు ఎక్కడా లేదని వివరించారు. తనకు లంచం ఆఫర్ చేసినట్టు ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అదానీని చాలాసార్లు కలిశా. రాష్ట్రంలో అదానీకి చాలా ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. అదానీతో భేటీకి, విద్యుత్ ఒప్పందాలకు సంబంధం లేదు. తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తా. నా పరువు ప్రతిష్ఠలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారు. తప్పుడు ప్రచారం చేసిన వారికి లీగల్ నోటీసులు ఇస్తాం. పరువు నష్టం దావాలు వేయబోతున్నాం. అమెరికాలో పెట్టిన కేసు గురించి నాకు తెలియదు. బైడెన్ పేరు ఉంటే ఆయనను అడుగుతారా' అని జగన్ ప్రశ్నించారు. 'తక్కువ రేటుకు విద్యుత్ తీసుకొస్తే.. నన్ను పొగాల్సిందిపోయి.. నన్ను సన్మానించాల్సింది పోయి ఇవన్నీ అభాండాలు వేస్తున్నారు. 2.49 రూపాయలకు నేను కరెంట్ తీసుకొచ్చా. ధర్మం, న్యాయం ఉండాలి కదా.. మంచి చేసినోడి మీద రాళ్లు వేయడం ఏంటీ. ప్రభుత్వ ఖజానాకి భారం తగ్గించడం కూడా సంపద సృష్టే కదా?.. ఏమంటావ్ నారా చంద్రబాబు నాయుడు' అని జగన్ ప్రశ్నించారు. 'రాష్ట్రం తిరోగమనం వైపు పయనిస్తోంది. రెడ్‌బుక్ పాలనతో రాజ్యాంగానికి తూట్లు పొడిచారు. రాష్ట్రంలో లిక్కర్, ఇసుక స్కామ్‌లతో పాటు.. పేకాట క్లబ్బులే కనిపిస్తున్నాయి. కలెక్షన్ మెకానిజంతో మాఫియా నడుస్తోంది. ఆరోగ్యశ్రీలో రూ.2 వేల కోట్ల బకాయిలు ఉన్నాయి. విద్యాదీవెన లేక డ్రాపౌట్లు పెరుగుతున్నాయి.' అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. వాలంటీర్లకి రెట్టింపు వేతనం ఇస్తానని హామీలిచ్చిన చంద్రబాబు.. గెలిచాక ఉన్న ఉద్యోగాలకే ఎసరుపెట్టేశారు. గ్రామాల్లోనే వందలాది సేవలు అందిస్తూ గ్రామ స్వరాజ్యం సాధించాం. ప్రజలకి వ్యయ ప్రయాసలు లేకుండా గుమ్మం ముందుకే ప్రభుత్వాన్ని తీసుకొచ్చాం. ఐదేళ్లు అభివృద్ధి దిశగా అడుగులు వేసిన రాష్ట్రం.. ఆరు నెలలుగా తిరోగమనం దిశగా వెళ్తోంది' అని జగన్ విమర్శించారు. 'గడప వద్దకే మెరుగైన వైద్యాన్ని తీసుకొచ్చి.. ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేశాం. డేట్ చెప్పి మరీ పథకాలు అందించాం. ఏ ఒక్కర్నీ విస్మరించకుండా నిష్పక్షపాతంగా అందించాం. ఐదేళ్లు ఆరోగ్యశ్రీతో పేదోళ్ల ఆరోగ్యానికి భద్రతతో పాటు భరోసాగా నిలిచాం. సాధ్యమేనా అని ఎగతాళి చేసిన వాళ్లు ముక్కున వేలేసుకునేలా చేశాం. కార్పొరేట్ స్కూళ్లకి సర్కారు బడి పోటీని ఇవ్వగలదా? అనే పరిస్థితులను నుంచి కార్పొరేట్ స్కూళ్లు అసూయపడేలా ఐదేళ్లలో సర్కారు బడుల్ని తీర్చిదిద్దాం' అని జగన్ వ్యాఖ్యానించారు.

ఒక పోస్టుపై రాష్ట్రవ్యాప్తంగా కేసులా?

ఏపీ హైకోర్టులో రామ్‌గోపాల్‌వర్మ మరో పిటిషన్

అమరావతి, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ మార్ఫింగ్ ఫోటోలను షేర్ చేసిన కేసులో పోలీసు విచారణకు హాజరుకాకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఏపీ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. ఎక్స్ లో తాను పెట్టిన పోస్టుపై అనేక కేసులు నమోదు చేస్తున్నారని... ఒక విషయంపై ఇన్ని కేసులు పెట్టడం సమంజసం కాదని పిటిషన్ లో ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేసులు నమోదు చేస్తుండటం చట్ట విరుద్ధమని అన్నారు. ఇకపై కేసులు పెట్టకుండా ఆదేశాలు జారీ చేయాలని, ఇప్పటి వరకు నమోదైన కేసులను క్వాష్ చేయాలని హైకోర్టును కోరారు. మరోవైపు వర్మ పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ పై హైకోర్టులో నిన్న విచారణ జరగాల్సి ఉంది. అయితే, ఆ పిటిషన్ విచారణకు రాలేదు. ఈరోజు వర్మ పిటిషన్ పై విచారణ జరిగే అవకాశం ఉంది. వర్మ కోసం పోలీసు బృందాలు గాలిస్తూనే ఉన్నాయి. విచారణకు హాజరుకాకుండా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వర్మపై పోలీసులు ఆగ్రహంతో ఉన్నారు. కాగా తాజాగా మరోసారి ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కోసం పోలీసులు వెతకడంపై ఆర్జీవీ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఎక్కడికి పారిపోలేదన్నారు. ఒకవేళ తనను పోలీసులు అరెస్ట్ చేస్తే, జైల్లో కూర్చుని కథలు రాసుకుంటానని చెప్పుకొచ్చారు. అలాగే ఒంగోలు పోలీసులు తనను అరెస్టు చేయడానికి రాలేదన్నారు. వాళ్లు కనీసం తన ఆఫీస్‌లోకి కూడా రాలేదని తెలిపారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో పలువురు తనకు ఫోన్ చేసి పరామర్శించడం చేస్తున్నారని, అది నచ్చకే ఫోన్ స్విచ్ఛాఫ్ చేశానని చెప్పుకొచ్చారు.

అవినాశ్ రెడ్డి పీఏ ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత

అమరావతి, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): వైసీపీ నేత, కడప లోక్ సభ సభ్యుడు అవినాశ్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కడప జిల్లా కోర్టు కొట్టివేసింది. అసభ్య పోస్టుల వ్యవహారంలో అరెస్టైన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం మేరకు పోలీసులు రాఘవరెడ్డిపై కేసు నమోదు చేశారు. పదహారు రోజులుగా రాఘవరెడ్డి పరారీలో ఉన్నాడు.దీంతో అరెస్ట్ భయంతో ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, సునీత, విజయమ్మపై వర్రా రవీందర్ రెడ్డితో రాఘవరెడ్డి అసభ్యకర పోస్టులు పెట్టించినట్లుగా ఆరోపణలు ఉన్నాయి.

తిరుమలలో ఎన్నో మార్పులు వచ్చాయి

భక్తులకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన దర్శనం

వివాదాలు లేకుండా టీటీడీ పాలన: మంత్రి ఆనం

అమరావతి, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుమలలో ఎన్నో మార్పులు వచ్చాయని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గతంలో సామాన్య భక్తులకు అనేక ఇబ్బందులు ఉండేవని... ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పిస్తున్నామని చెప్పారు. గతంలో తిరుమలలో ఎన్నో వివాదాలు ఉండేవని... ఇప్పుడు ఎలాంటి వివాదాలు లేకుండా టీటీడీ పాలన కొనసాగుతోందని ఆనం తెలిపారు. ప్రతి నెల తిరుమలకు వచ్చి భక్తుల సౌకర్యాలు మెరుగుపడ్డాయా? లేదా? అనేది పరిశీలిస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలోని 5,400 ఆలయాలకు ధూప దీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తాన్ని రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచామని తెలిపారు. మఠాలు వ్యాపారాత్మక ధోరణిలో ఉంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని చెప్పారు.

మరిన్ని ఆలయాలకు దీప, ధూప నైవేద్యాలు: ఆనం

తిరుమల, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): ఏపీలోని మరిన్ని ఆలయాలకు ధూప, దీప నైవేద్యం కింద నిధులు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. ఇప్పటికే ఆలయాలకు ఇస్తున్న నిధులను రెన్యూవల్ చేశామని తెలిపారు. గురువారం తిరుమలలో మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో కలిసి వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రంగనాయకుల మండపంలో పండితులు వారిని శాలువలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శ్రీవారి దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. తిరుమల మఠాల అక్రమాలపై టీటీడీ పాలకమండలి దృష్టి సారించిందని తెలిపారు. తిరుమలలో నాలుగు మాసాల్లోనే చాలా మార్పు వచ్చిందని అన్నారు. భవిష్యత్‌లోను ఆలయాన్ని దర్శించి భక్తులకు సౌకర్యాల కల్పనను పరిశీలిస్తామన్నారు. ప్రస్తుతం ధూప,దీప నైవేద్యాలకు ఇస్తున్న రూ. 5వేలను , కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 10 వేలకు పెంచి ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 5,400 ఆలయాలకు ధూప, దీప నైవేద్యానికి నిధులు ఇస్తున్నామని వెల్లడించారు.

ఏపీ ఉద్యోగులకు తీపి కబురు

సాయంత్రం 6 తర్వాత పని చేయొద్దంటూ ఆదేశం

కార్యాలయాల్లో ఎక్కువ సమయం గడపవద్దంటూ సూచన

అమరావతి, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): ప్రభుత్వ ఉద్యోగులపై పని ఒత్తిడి, వివిధ శాఖల ఉద్యోగులు కార్యాలయాల్లోనే ఎక్కువ సమయం గడపాల్సి వస్తుండటంతో ముఖ్యమంత్రి వారి సమస్యల్ని పరిష్కరించాలని నిర్ణయించారు. సాయంత్రం 6 గంటల తర్వాత పనిచేయాల్సిన అవసరం లేదని ఇళ్లకు వెళ్లిపోవచ్చని ఉద్యోగులకు చంద్రబాబు సూచించారు. పని ఒత్తిడిలో పడి కుటుంబాల్ని నిర్లక్ష్యం చేస్తుండటం, ఆరోగ్యం పాడు చేసుకుంటున్న ఉద్యోగులకు చంద్రబాబు శుభవార్త వినిపించారు. రాష్ట్రంలో ఉద్యోగులు సాయంత్రం ఆరు గంటల తర్వాత ఆఫీసు వదిలి ఇళ్లకు వెళ్లిపోవాలని చంద్రబాబు సలహా ఇచ్చారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు ఉద్యోగులకు ఈ సూచన చేశారు. ముఖ్యమంత్రి ప్రకటనను ఉద్యోగులు స్వాగతిస్తున్నారు. రాష్ట్రంలో ఉద్యోగులంతా స్మార్ట్ వర్క్ చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల తర్వాత ఆఫీస్‌లో ఉండొద్దని వారికి సూచించారు. అలాగే తాను కూడా 6 గంటలకే సచివాలయం నుంచి వెళ్లిపోతానని తెలిపారు. రాత్రి పొద్దుపోయే వరకు శాఖల వారీగా సమీక్షలు చేయడం, ముఖ్యమంత్రి, ఉన్నతాధికారుల కోసం మిగిలిన ఉద్యోగులు కూడా సచివాలయంలో పడిగాపులు పడాల్సి వస్తుంది. ఉన్నతాధికారులు, మంత్రులు స్థాయి ఉద్యోగులు వాహనాల్లో వెళ్లిపోయిన కిందిస్థాయి ఉద్యోగులు నివాసాలకు చేరుకోడానికి నానా పాట్లు పడాల్సి వస్తోంది. ఇక వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా ఈ ఇబ్బందులు తప్పడం లేదు. కొన్ని శాఖల్లో ఉదయం వస్తే రాత్రి పొద్దుపోయిన తర్వాత ఇళ్లకు చేరుకోవాల్సి వస్తోంది. దీంతో ఉద్యోగులు హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలని వారికి చంద్రబాబు సూచించారు. గతంలో ఎక్కువ గంటలు ఆఫీసుల్లో ఉండి పనిచేసే సంస్కృతి ఉండేదని చంద్రబాబు ఉద్యోగులకు గుర్తుచేశారు. ఇప్పుడు అమల్లోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఇప్పుడు ఉద్యోగులకు ఎక్కువ సమయం ఆఫీసుల్లోనే ఉండి పనిచేయాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు తెలిపారు. కాబట్టి సాయంత్రం 6 గంటల తర్వాత ఎవరూ ఆఫీసుల్లో ఉండొద్దనేది తన విధానంగా వివరించారు.రాష్ట్రంలో సచివాలయ ఉద్యోగులతో పాటు ఏ శాఖలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు అయినా ఎక్కువ గంటలు కష్టపడాల్సిన పనిలేదన్నారు. అలాగే స్మార్ట్ వర్క్ ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని కూడా ఉద్యోగులకు సూచించారు. ముఖ్యమంత్రి ప్రకటనకు అనుగుణంగా ఉద్యోగుల పనివేళలపై స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి ప్రకటన నేపథ్యంలో పనివేళలను ఖచ్చితంగా అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

జమ్మలమడుగులో ఉద్రిక్తత

జేసీ బ్రదర్స్- ఆదినారాయణరెడ్డి

వర్గాల మధ్య వివాదం

కడప జిల్లా, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): జమ్మలమడుగులో నియోజక వర్గ పరిధిలో ఉద్రిక్తత కొనసాగుతోంది. ఆర్టీపీపీ నుంచి ప్లెయాస్ పౌడర్ తాడిపత్రికి తరలించే విషయంలో జేసీ బ్రదర్స్ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వర్గాల మధ్య వివాదం నడుస్తోంది. రెండు రోజులుగా ఇరు వర్గల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఆ చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. అటు తాడిపత్రి నుంచి జేసీ వర్గీయులు మళ్లీ వస్తున్నారన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందు జాగ్రత్తగా పోలీసు బలగాలు మొహరించాయి. అనంత పురం, కడప జిల్లా బోర్డర్ అయిన కొండాపురం మండలంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఆర్టీపీపీ నుండి ప్లయాస్ పౌడర్‌ను తాడిపత్రికి తరలించే విషయంలో జేసీ బ్రదర్స్ ఆదినారాయణ వర్గాల మధ్య వివాదం నడుస్తోంది. కాగా జేసీ దివాకర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి.. ఇద్దరూ కూటమి నేతలే కావడం విశేషం. జేసీ దివాకర్‌రెడ్డి తాడిపత్రికి చెందిన టీడీపీ నాయకుడు, ఆదినారాయణరెడ్డి బీజేపీ ఎమ్మెల్యే. వీళ్లిద్దరి మధ్య ప్లెయాష్ తరలింపునకు సంబంధించిన ఒప్పందంపై విభేదాలు తలెత్తాయి. జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోకి ఆర్టీపీపీ వస్తుంది. దీంతో తమ నియోజకవర్గంలో ఏం జరిగినా తమ కనుసన్నల్లోనే జరగాలని ఆదినారాయణరెడ్డి భావిస్తున్నారు. అయితే తాడిపత్రి నియోజకవర్గంలోని సిమెంట్ పరిశ్రమలకు ఆర్టీపీపీ నుంచి జేసీ దివాకర్‌రెడ్డి వర్గీయుల వాహనాలు తీసుకువస్తామని జేసీ ప్రభాకర్ రెడ్డి అంటున్నారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య పంచాయతీ పెరిగిపోయింది. ఆర్టీపీపీకి ఎట్టి పరిస్థితుల్లో రానివ్వకూడదని ఆదినారాయణరెడ్డి వర్గీయులు పంతం పట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం జేసీ దివాకర్‌రెడ్డి వాహనాలు ఆర్టీపీపీకి వస్తున్నాయని తెలిసి, ఆర్టీపీపీ సమీపంలోని కలమల్ల వద్ద ఆదినారాయణరెడ్డి వర్గీయులు భారీగా మోహరించారు. వస్తే అడ్డుకోడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ విషయం తెలిసిన పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ బందోబస్తు ఏర్పాటు చేశారు. బూదిద తమ దగ్గర ఉంది కాబట్టి తమ వాహనాలతో తరలిస్తామని ఆదినారాయణరెడ్డి వర్గీయులు అంటున్నారు. కానీ తరలించేది తాడిపత్రికి కాబట్టి తమ వాహనాల్లోనే తీసుకువస్తామని జేసీ ప్రభాకర్ రెడ్డి అంటున్నారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య పంచాయతీ పెరిగిపోయింది.

కొత్త మద్యం పాలసీ

ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వం

అమరావతి, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం కొత్తగా మద్యం పాలసీని ప్రవేశపెట్టింది. కొత్తగా ప్రవేశపెట్టిన మద్యం పాలసీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం వచ్చి చేరింది. కొత్త మద్యం పాలసీలో భాగంగా కర్నూలు జిల్లాలో 99 మద్యం దుకాణాలకు గాను 3045 దరఖాస్తులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం కొత్తగా మద్యం పాలసీని ప్రవేశపెట్టింది. కొత్తగా ప్రవేశపెట్టిన మద్యం పాలసీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం వచ్చి చేరింది. కొత్త మద్యం పాలసీలో భాగంగా కర్నూలు జిల్లాలో 99 మద్యం దుకాణాలకు గాను 3045 దరఖాస్తులు వచ్చాయి. కర్నూలు జిల్లా మద్యం దుకాణాల టెండర్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారు 60,90,00,000 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చి చేరింది. అయితే ఈ మద్యం అమ్మకాలకు సంబంధించి టెండర్ల ద్వారా లైసెన్సులు పొందిన వ్యాపారస్తుల మాత్రమే మద్యం అమ్మకాలు చేపట్టేలా చర్యలు చేపట్టినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుంది. మరోవైపు కర్ణాటక బార్డర్ సమీప గ్రామాల్లో అక్రమ మద్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. దీంతో గ్రామీణ ప్రాంతంలో తాగడానికి సరైన మంచి నీరు లేకపోయినా మద్యం మాత్రం ఏరులై పారుతుందని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు జిల్లాకు పక్కనే తుంగభద్ర నది ఉన్నా ఎన్నో దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతంలో తాగడానికి గుక్కెడు మంచినీళ్లు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచినీళ్ల కోసం కిలోమీటర్ల మేర ప్రయాణించి నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి కర్నూలు జిల్లాలో చాలా గ్రామాలకు ఏర్పడిందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా గ్రామీణ ప్రాంతంలో ఈ నీటి సమస్యను మాత్రం తీర్చలేక పోతున్నారన్నారు. కానీ మద్యం మాత్రం ఏరులై పారుతుంది. దీని ద్వారా రోజంతా కష్టపడి నాలుగు రూపాయలు సంపాదిస్తే అదంతా మద్యానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఇంట్లో మహిళలు వంటలు వండుకోవడానికి కూడా డబ్బులు మిగలడం లేదని సంపాదించినదంతా మగవారు మద్యానికి బానిసై డబ్బును మద్యానికి వెచ్చేస్తే మూడు పూటలా భోజనం చేసేందుకు కూడా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నేటికీ తలెత్తుతుందని శ్రీనివాస నగర మహిళలు వాపోయారు. వీటన్నింటికీ కారణం గ్రామీణ ప్రాంతంలో ఆక్రమంగా ఏర్పాటు అయ్యే ఈ బెల్ట్ షాపుల ద్వారానే ఏర్పడుతుందని కాబట్టి ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి గ్రామీణ ప్రాంతంలో అదేవిధంగా అక్రమ మద్యాన్ని అమ్ముతున్నటువంటి వారిపై దృష్టి సారించి గ్రామీణ ప్రాంతంలో బెల్ట్ షాపులు లేకుండా అక్రమ మద్యాన్ని అరికట్టాలని మహిళలు కోరుతున్నారు.

విశాఖను భయపెడుతున్న డయేరియా

అమరావతి, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): మహా విశాఖ నగర పాలక సంస్థలో డయేరియా కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో చాలావరకు భయాందోళనలు నెలకొన్నాయి. విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం నగరంలో డయేరియా కేసులు ఒక్కసారిగా 13 -16 వరకు నమోదయ్యాయి. దీంతో నగరంలో భయాందోళనలు మొదలయ్యాయి. సాధారణంగా చలికాలం మొదట్లో, వర్షాకాలం మధ్యలో ఎక్కువగా డయేరియా కేసులు నమోదు అవుతుంటాయి. అయితే ఈ శీతాకాలం సీజన్లో ప్రస్తుతం 16 కేసులు నమోదు అవడంతో అధికారులు కూడా అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా ఎందుకు 16 కేసులు నమోదు అయ్యాయనే విషయం మీద ఇప్పటికే విచారణ మహా విశాఖ నగర పాలకసంస్థ (జీవీఎంసీ) పరిధిలో 98 వార్డులు ఉన్నాయి. ఈ 98 వార్డుల్లో మురికివాడలనేవి చాలా తక్కువగా ఉన్నాయి. 98 వార్డుల్లో 15 -20 కి లోపే వేళ్లపై లెక్కపెట్టుకునేలా మాత్రమే మురికివాడల్లో నివసించే ప్రజలు ఉంటున్నారు. అటు గాజువాక నుంచి ఇటు భీమిలి వరకు చాలా వరకు ప్రాంతాల్లో శానిటేషన్ సిబ్బంది అప్పటికప్పుడు పరిశుభ్రత చర్యలు చేపడుతూ వస్తుంది. ముఖ్యంగా ఉదయం ఇళ్ల వద్ద చెత్తలు తీసే దగ్గరనుంచి సాయంత్రం వరకు చాలా ప్రాంతాల్లో నిల్వ నీరు లేకుండా చేస్తోంది. ఇక డయేరియా ఎక్కువగా వచ్చేది నిల్వనీరు, మురుగునీటి వల్లేనన్న సంగతి తెలిసిందే. ఈ అపరిశుభ్ర నీటిని ఆశ్రయించి దోమలు, ఈగలు వంటి కీటక జాతి పుడుతుంది. ఇందులో కొన్ని రకాల దోమల వల్ల డయేరియా కేసులు వచ్చే అవకాశం నేపథ్యంలో ప్రస్తుతం అన్నిచోట్ల కూడా శానిటేషన్‌ను తీవ్రతరం చేసింది జీవీఎంసీ. ప్రస్తుతం విశాఖపట్నం, గోపాలపట్నం అలాగే 104 ఫోర్ ఏరియా ప్రాంతంలో డయేరియా కేసులు నమోదయ్యాయి. దాదాపు 16 వరకు కేసులు నమోదైనట్టు అధికారికంగా అధికారులు ధృవీకరించారు. వీరందరికీ చికిత్స అందిస్తున్నారు. వీరిలో 13 మందికి ప్రస్తుతం ఏ ప్రాణాపాయం లేదని, కోలుకున్నారని అధికారులు చెబుతున్నారు. మరో ముగ్గురు పరిస్థితి కాస్త ఇబ్బందిగా ఉన్నప్పటికీ వారు కూడా కోలుకుంటారని జీవీఎంసీ అధికారులు చెబుతున్నారు. మరోవైపు ఈ విషయంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జగదీశ్వరరావు ప్రత్యేక చర్యలు చేపట్టారు. డయేరియాకి గురైన 16 మంది బాధితులను విశాఖ కెజిహెచ్ కి తరలించి ప్రత్యేక వైద్యం అందించారు. చికిత్స అందించి 13 మందిని ఇప్పటికే ప్రాణాపాయం లేకుండా చేశారు. మిగతా ముగ్గురిని కూడా రేపు డిశ్చార్జ్ చేస్తామని ఎవరికీ ప్రాణాపాయం లేదని డిఎంహెచ్‌వో జగదీశ్వరరావు చెబుతున్నారు. అయితే ఇది ఎందువల్ల వచ్చిందనే విషయం మీద ఇప్పటికే విచారణ చేశామని, వీళ్లందరికీ ఫుడ్ పాయిజన్ వల్ల మాత్రమే డయేరియా వచ్చిందని అంటున్నారు. ముఖ్యంగా దోమల కారణంగా ఏ డయేరియా కేసు నమోదు కాలేదని, కేవలం ఫుడ్ పాయిజన్ వల్ల మాత్రమే ఈ 16 కేసులు నమోదయ్యాయని అంటున్నారు. ఇవి కూడా రేపు సాయంత్రం కల్లా మొత్తం క్లియర్ అయిపోతాయని డిఎంహెచ్‌వో జగదీశ్వరరావు చెబుతున్నారు.

ప్రతీ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి

సూపర్ సిక్స్ పథకాలకూ కార్డు ఉండాల్సిందే

ప్రతి ఒక్కరికీ సంక్రాంతిలోపు రేషన్ కార్డు

అమరావతి, నవంబర్ 28(ఋషి ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించింది. వాటిని అమలు చేయడానికి తగిన ప్రణాళికలను రూపొందించే పనిలో ఉంది. అయితే అంతకంటే ముందు ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. చంద్రబాబు సర్కారు ఇప్పటి వరకు అమలు చేస్తున్న పథకాలు, లబ్ధి పొందుతున్న వారికి కొత్త కండీషన్ పెట్టింది. ఇకపై రాష్ట్రంలో స్టూడెంట్స్‌కి ఫీజ్ రీయింబర్స్‌మెంట్, గృహిణులకు దీపం-2 పథకం వర్తింపజేయాల్సిన్నా..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు రేషన్ కార్డు కలిగి ఉండాలని ఏపీ ప్రభుత్వం తేల్చి చెప్పింది. అర్హులైన వాళ్లలో రేషన్ కార్డులు లేని వారికి సంక్రాంతిలోగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లుగా తెలుగుదేశం పార్టీ వెబ్ సైట్లో పెట్టడం జరిగింది. ప్రభుత్వం ఏదైనా సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే దానికి సంబంధించి ఎవరు అర్హులు అనే విషయాన్ని గుర్తించడం ముఖ్యం. అందుకే ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఇప్పుడు మరో నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలో ఫించన్ తీసుకునే వాళ్ల దగ్గర నుంచి ఫీజ్ రీయింబర్స్‌మెంట్ విద్యార్థులు, దీపం-2 పథకం లబ్ధిదారులు తప్పని సరిగా రేషన్ కార్డు కలిగి ఉండాలని నిర్ణయించింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవి కావాలన్నా రేషన్ కార్డు తప్పనిసరి. ఏపీలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్రాంతి లోపు రేషన్ కార్డు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించినట్లుగా టీడీపీ వెబ్ సైట్లో పెట్టడం జరిగింది. ఇప్పటికే ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియను మొదలుపెట్టింది. అర్హులైన వారు డిసెంబర్ 2 నుంచి 28వ తేది వరకు అప్లై చేసుకోవాలని సూచించింది. ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్నవారికి కూడా కొత్త కార్డులు మంజూరు చేయనుంది. ఇప్పటి వరకు రేషన్ కార్డులు ఉన్నవారికి కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం వెనుక అర్థం ఏమిటంటే గతంలో సీఎంలుగా పని చేసిన వారి ఫోటోలను తొలగించి ..ఏపీ ప్రభుత్వ గుర్తింపు ఫోటోతో కార్డుల్లో కొత్తగా చేరిన సభ్యులు, లేదంటే లేని వ్యక్తుల పేర్లను తొలగించి అప్‌డేట్ చేయనుంది.

మహా ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్!?

బీజేపీ వద్దే కీలక మంత్రి పదవులు!

శివసేనకు 12 మందికి మంత్రి పదవులు

అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9మంత్రి పదవులు

ముంబై, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): మహారాష్ట్ర ముఖ్యమంత్రి పీఠంపై స్పష్టత వచ్చినట్లు తెలిసింది. బీజేపీ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీ అధిష్ఠానం ఈ మేరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో పాటు ఎన్డీఏ పక్షాలకు స్పష్టతనిచ్చినట్లు తెలుస్తున్నది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇక ముఖ్యమంత్రితోపాటు సగానికిపైగా మంత్రి పదవులను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలిసింది. మహారాష్ట్రలో సీఎంతో సహా అత్యధికంగా 43 మంది మంత్రులను నియమించుకునే వీలుంటుంది. ఇందులో షిండే నేతృత్వంలోని శివసేనకు 12, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9 మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో షిండే వర్గానికి మూడు కీలక మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, జలవనరులు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. కాగా, ఈ విషయంలో బుధవారం శివసేన నేత ఏక్ నాథ్ షిండే కొంత స్పష్టతనిచ్చారు. మహాయుతి కూటమి నుంచి ఎవరిని సీఎంగా ఎంపిక చేయాలనే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ కి కూటమి నేతలు అప్పగించారు. ప్రధాని మోదీ నిర్ణయమే ఫైనల్ అని, ఆ నిర్ణయాన్ని తామంతా అంగీకరిస్తామని ఏక్ నాథ్ షిండే చెప్పారు. ముంబైలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏక్ నాథ్ షిండే మాట్లాడుతూ ప్రధాని మోదీ తమ కుటుంబ పెద్ద అని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ నాయకత్వం తనను అడ్డంకిగా భావించరాదని ఆయన అన్నారు. తన వల్ల మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుకు ఏదైనా సమస్య వస్తుందని ఎలాంటి సందేహం పెట్టుకోవద్దని, మీరు ఏ నిర్ణయం తీసుకున్నా ఆ నిర్ణయం తనకు ఆమోదయోగ్యమేనని ప్రధానికి చెప్పానని షిండే వెల్లడించారు. "నన్ను అడ్డంకిగా చూడొద్దని ప్రధాని మోదీకి, అమిత్ షాకు చెప్పాను. వారు ఏ నిర్ణయం తీసుకున్నా నేను కట్టుబడి ఉంటాను" అని చెప్పారు. మహారాష్ట్ర సీఎం పదవికి సంబంధించి బీజేపీ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తమ పార్టీ మద్దతు ఇస్తుందని షిండే చెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్ణయానికి తను, శివసేన కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు. తాను సామాన్యుడిగానే పనిచేశానని, తనను తాను ఎప్పుడూ ముఖ్యమంత్రిగా భావించలేదని షిండే అన్నారు. తాను నిరుపేద కుటుంబం నుంచి వచ్చానని, రాష్ట్ర ప్రజల బాధలు, కష్టాలను అర్థం చేసుకోగలనని, వారి కష్టాలు తీర్చడమే తన లక్ష్యమని చెప్పారు. ఒక సీఎంగా శివసేన వ్యవస్థాపకుడు బాల్ ఠాకరే, ప్రధాని మోదీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించానని చెప్పారు. "గత రెండున్నరేళ్లలో నేను చేసిన పనులతో చాలా సంతృప్తిగా ఉన్నాను. నేను కలత చెందే రకం కాదు. ప్రజల కోసం పోరాడే, పోరాడే వ్యక్తిని" అని ఆయన అన్నారు. ఏక్ నాథ్ షిండే బుధవారం మళ్లీ ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధాని మోదీ , అమిత్ షాలతో మహాకూటమి మిత్రపక్షాల సమావేశం కూడా జరగనుంది. కాగా, సీఎం పదవిపై ఏక్ నాథ్ షిండే వైఖరికి మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ బవాన్ కులే కృతజ్ఞతలు తెలిపారు. "ఆయన ఎప్పుడూ కేంద్ర నాయకత్వాన్ని గౌరవించారు. పాటించారు. బీజేపీ కేంద్ర నాయకత్వం ఇచ్చిన ప్రతి సూచనను ఆయన పాటించారు. ఆయన నిజమైన మహాకూటమి నాయకుడిగా వ్యవహరించారు. అందుకు ఆయనకు ధన్యవాదాలు, అభినందనలు" అన్నారు.

వయనాడ్ ఎంపీగా ప్రియాంకగాంధీ ప్రమాణస్వీకారం

ముంబై, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వయనాడ్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ప్రియాంక తన తల్లి, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ, సోదరుడు, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి పార్లమెంట్‌కు చేరుకున్నారు. లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ఆమెతో ప్రమాణం చేయించారు. పోడియం వద్దకు వెళ్లిన ప్రియాంక.. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు. తొలిసారి లోక్‌సభలో అడుగుపెట్టిన ప్రియాంక.. చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సోనియా, రాహుల్‌తోపాటు.. ప్రియాంక పిల్లలు రైహాన్ వాద్రా, మిరయా వాద్రా కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన తల్లికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా,

ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన

1,190 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్

న్యూఢిల్లీ, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి):దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు భారీ నష్టాలను మూటకట్టుకున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ అనుసరించనున్న విధానాలు, వాణిజ్య యుద్ధ భయాలు, అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై నెలకొన్న అనిశ్చితి మార్కెట్ల పతనానికి కారణమయింది. ఐటీ స్టాక్స్ లో అమ్మకాల ఒత్తిడి కూడా మార్కెట్లపై ప్రభావం చూపింది. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,190 పాయింట్లు నష్టపోయి 79,043కి దిగజారింది. నిఫ్టీ 360 పాయింట్లు కోల్పోయి 23,914కి పడిపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ లో ఇన్ఫోసిస్ (-3.46%), మహీంద్రా అండ్ మహీంద్రా (-3.36%), బజాజ్ ఫైనాన్స్ (-2.84%), అదానీ పోర్ట్స్ (-2.73%), హెచ్సీఎల్ టెక్నాలజీస్ టాప్ లూజర్లుగా ఉన్నాయి.

అదుపు తప్పి బస్సు బోల్తా

60 మంది విద్యార్థులకు గాయాలు

బెంగళూరు, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): విహార యాత్రకు వెళ్లిన స్కూల్ బస్సు అదుపు తప్పి బోల్తా కొట్టడంతో 60 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లిన బస్సు నిదానంగా ఒకవైపు ఒరిగిపోవడంతో విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారని, లేదంటే మరింత ఘోరం జరిగేదని బాధిత విద్యార్థులు చెబుతున్నారు. కర్ణాటకలోని ఓ పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులను ఉపాధ్యాయులు గురువారం ఉదయం హంపి, విజయపురలకు విహారయాత్రకు తీసుకెళ్లారు. బస్సు కొప్పాల్‌లోని గంగావతి సమీపానికి చేరుకోగానే బోల్తా పడింది. ప్రమాదంలో బస్సులో ఉన్న విద్యార్థులతోపాటు ఏడుగురు ఉపాధ్యాయులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు

న్యూఢిల్లీ, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ప్రశాంత్ విహార్ ప్రాంతంలోని పీవీఆర్ మల్టీప్లెక్స్ సమీపంలో గల ఓ స్వీట్ షాప్‌లో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. పేలుడు ధాటికి చుట్టుపక్కల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గురువారం ఉదయం 11:48 గంటల సమయంలో స్వీట్ షాప్ వద్ద పేలుడు సంభవించినట్లు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందింది. సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ఈ మేరకు ఆ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ప్రమాద స్థలిలో తెల్లటి పొడి లాంటి పదార్థం దొరికినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

మీ పద్ధతి అస్సలు బాగాలేదు

ప్రతిపక్ష నేతలపై రాజ్యసభ ఛైర్మన్ ఆగ్రహం

న్యూఢిల్లీ, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమై నేటికి మూడు రోజులైంది. మూడు రోజుల నుంచి ఉభయసభలను అమెరికాలో అదానీ సంస్థపై కేసుల అంశం కుదిపేస్తుంది. అదానీ సంస్థపై కేసుల గురించి చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. దాంతో సభలు వాయిదాపడుతూ వస్తున్నాయి. గురువారం కూడా ప్రతిపక్షాల ఆందోళనల నడుమ ఉభయసభలు రేపటికి వాయిదాపడ్డాయి. ఈ క్రమంలో పెద్దల సభను రేపటికి వాయిదా వేసే ముందు రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ప్రతిపక్ష సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఛాంబర్ కేవలం చర్చలకు వేదిక కాదని, అంతకంటే ఎక్కువని, సభ ప్రతిష్ఠను దిగజార్చే చర్యలకు పూనుకోవద్దని ధన్‌కర్ మండిపడ్డారు.

మోడీ హత్యకు ప్లాన్ అంటూ ఫోన్ కాల్

అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం

న్యూఢిల్లీ, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి హత్య బెదిరింపులు వచ్చాయి. ఓ మహిళ ముంబై పోలీసులకు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు పేర్కొంది. గురువారం ఉదయం ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు ఫోన్ చేసిన వ్యక్తి బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఫోన్‌కాల్‌ను ట్రేస్ చేయగా.. 34 ఏళ్ల మహిళ ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిన మహిళను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. సదరు మహిళ మానసిక పరిస్థితి బాగోలేదని పోలీసులు భావిస్తున్నారు.

ఢిల్లీలో పెరిగిన చలి తీవ్రత

న్యూఢిల్లీ, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): దేశరాజధాని ఢిల్లీలో చలి తీవ్రత పెరిగింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. గురువారం ఉదయం అత్యంత శీతలమైన పరిస్థితులు నెలకొన్నాయి. భారత వాతావరణ శాఖ ప్రకారం.. ఢిల్లీలో గురువారం ఉదయం ఉష్ణోగ్రతలు 10.1 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. సాధారణం కంటే 0.2 డిగ్రీలు తక్కువగా నమోదైంది. ఈ సీజన్‌లో ఇంత తక్కువ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఇదే తొలిసారి అని ఐఎండీ తెలిపింది. మరోవైపు ఇవాళ ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రతలు 26 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. వాయువ్య దిశ నుంచి వీస్తున్న గాలులే ఉష్ణోగ్రతలు తగ్గడానికి కారణమని ఐఎండీ తెలిపింది. శుక్రవారం నాటికి 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. ప్రస్తుతం ఢిల్లీ వాసులు చలి తీవ్రతకు గజగజ వణుకుతున్నారు. చలికి తోడు ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో కాలుష్య స్థాయిలు కూడా అధికంగానే ఉన్నాయి. నగరాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది.

ఇజ్రాయెల్-హిజ్బొల్లా కాల్పుల విరమణ

ఇజ్రాయెల్, హిజ్బొల్లా మధ్య 13 నెలల పోరాటానికి తెరపడింది. ఇరు వర్గాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించా రు. ఈ ఒప్పందం బుధవారం నుంచి అమలులోకి వచ్చింది. లెబనాన్‌లో పోరాటాన్ని నిలిపివేసి, 'హిజ్బొల్లా, ఇతర ఉగ్రవాద సంస్థల నుంచి ఇజ్రాయెల్‌ను రక్షించడం' ఈ ఒప్పందం లక్ష్యం అని యుఎస్, ఫ్రాన్స్ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. 'శాశ్వత కాల్పుల విరమణ' లక్ష్యంగా ఈ ఒప్పందం జరిగిందని బైడెన్ ప్రకటించారు. ఒప్పందంలో భాగంగా, 60 రోజులలో హిజ్బొల్లా బ్లూ లైన్ (లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య అనధికారిక సరిహద్దు), లిటాని నదికి (ఉత్తర దిశకు సుమారు 30 కి.మీ దూరం) మధ్య ఉన్న ప్రాంతం నుంచి తన ఆయుధాలను తొలగిస్తుంది. లెబనాన్ సైన్యం ఆ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకుంటుంది. ఆయుధాలు, సైనిక నిర్మాణాలు తొలగిస్తారు, వాటిని మళ్లీ అక్కడ పునర్నిర్మించకుండా చూసుకుంటాయి. అదే 60 రోజులలో ఇజ్రాయెల్ నెమ్మదిగా తన దళాలను, పౌరులను అక్కడి నుంచి ఉపసంహరించుకుంటుంది. సరిహద్దుకు ఇరువైపులా ఉన్న ప్రజలు తమ ఇళ్లకు తిరిగి రావడానికి ఇది వీలు కల్పిస్తుందని బైడెన్ చెప్పారు.అమెరికా అధికారి ప్రకారం.. దక్షిణాన హిజ్బుల్లా స్థానంలో ఐదు వేల మందితో కూడిన లెబనాన్ దళాలను మోహరించడం ఈ ఒప్పందంలో ఉంది. అయితే, దీని గురించిన దోళనలు ఉన్నాయి. లెబనాన్ సైన్యం కాల్పుల విరమణను ఎలా అమలు చేస్తుంది? అవసరమైతే అది హిజ్బొల్లాతో తలపడుతుందా? ఇది బలమైన మత, జాతి సమూహ విభేదాలున్న దేశంలో పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. అయితే, ఒప్పందం ప్రకారం బాధ్యత లను పూర్తిగా నెరవేర్చడానికి తమ వద్ద తగినంత నిధులు, సిబ్బంది, సామగ్రి లేవని లెబనాన్ సైన్యం పేర్కొంది. కాగా, మిత్రదేశాల సహాయంతో లెబనాన్‌కు ఈ సమస్య నుంచి సడలింపు దొరకవచ్చు. హిజ్బొల్లా ప్రస్తుతం బలహీనంగా ఉందని చాలామంది పాశ్చాత్య అధికారులు అంటున్నారు. మొత్తం దేశంపై నియంత్రణను తిరిగి పొందడానికి లెబనాన్ ప్రభుత్వానికి ఇది అవకాశంగా మారింది.ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 1701పై ఆధారపడి ఈ ఒప్పందం జరిగింది. ఇదే 2006లో ఇజ్రాయెల్, హిజ్బొల్లా మధ్యన జరిగిన యుద్ధాన్ని ముగించింది. 1701 తీర్మానం ప్రకారం, లిటాని నదికి దక్షిణాన ఉన్న ప్రాంతంలో లెబనీస్ ప్రభుత్వ, యూఎన్ శాంతి పరిరక్షక దళం (యునిఫిల్) మినహా ఎలాంటి సాయుధ గ్రూపులు లేదా ఆయుధాలు ఉండకూడదు. అయితే, ఈ నిబంధనలను ఉల్లంఘించారని ఇరువర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి. హిజ్బొల్లా అక్కడ మౌలిక సదుపాయాలను నిర్మించిందని ఇజ్రాయెల్ వాదిస్తోంది. తమ భూభాగంపై సైనిక విమానాలు తీసుకొచ్చి ఇజ్రాయెల్ తీర్మానాన్ని ఉల్లంఘించిందని లెబనాన్ అంటోంది. ఈసారి ఉల్లంఘనలను గుర్తించడానికి యునిఫిల్, లెబనాన్, ఇజ్రాయెల్‌లతో కూడిన ప్రస్తుత పర్యవేక్షణ వ్యవస్థలో అమెరికా, ఫ్రాన్స్ చేరుతాయని యుఎస్ అధికారి ఒకరు తెలిపారు. మరోవైపు, అమెరికా మద్దతుతో లెబనాన్‌లో స్వేచ్ఛగా సైనిక చర్య తీసుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందని ప్రధాని నెతన్యాహు అన్నారు. ' ఒప్పందాన్ని ఉల్లంఘించి, హిజ్బొల్లా ఆయుధాలు పొందడానికి ప్రయత్నిస్తే.. మేం దాడి చేస్తాం. సరిహద్దుల్లో ఉగ్రవాద కేంద్రాలను పునర్నిర్మిస్తే దాడులు చేస్తాం. అది రాకెట్లను ప్రయోగించినా, సొరంగాలు తవ్వినా, రాకెట్లతో ట్రక్కులను తీసుకువచ్చినా దాడి చేస్తాం' అని ఆయన అన్నారు. 'హిజ్బొల్లా లేదా మరెవరైనా ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇజ్రాయెల్‌కు ముప్పు తలపెడితే అంతర్జాతీయ చట్టం ప్రకారం తనను తాను రక్షించుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉంది' అని బైడెన్ మీడియా ప్రతినిధులతో చెప్పారు. ఈ ఒప్పందం లెబనాన్ సార్వభౌమత్వాన్ని గౌరవిస్తుందని కూడా ఆయన అన్నారు.

సీఎంగా సోరెన్ ప్రమాణం

జార్ఖండ్‌లో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

రాంచి,నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): జార్ఖండ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఆ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా జేఎంఎం చీఫ్ హేమంత్ సోరేన్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రిగా హేమంత్ ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. రాంచీలో జరిగిన ఈ కార్యక్రమానికి హేమంత్ సోరెన్ భార్య, పిల్లలు, తల్లిదండ్రులు షిబు సోరెన్, రూపి సోరెన్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, ఆర్జేడీ నేత తేజశ్వి యాదవ్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఆయన భార్య సునితా కేజ్రీవాల్, ఎంపీ రాఘవ్ చద్దా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. లభించిన సంగతి తెలిసిందే.

16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

చట్టాన్ని ఆమోదించిన ఆస్ట్రేలియా సెనేట్

న్యూఢిల్లీ, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): చిన్నపిల్లలకు సోషల్ మీడియా వాడకాన్ని నిషేధిస్తూ ఆస్ట్రేలియా సెనేట్ గురువారం ఒక చట్టాన్ని ఆమోదించింది, ప్రపంచంలో ఇటువంటి చట్టాన్ని కలిగి ఉన్న మొదటి దేశంగా నిలిచింది. ఆస్ట్రేలియా సెనేట్ లో ఈ బిల్లుకు 34 ఓట్లు అనుకూలంగా, 19 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి. అంతకుముందు ప్రతినిధుల సభలో ఈ బిల్లుకు అనుకూలంగా 102 ఓట్లు, వ్యతిరేకంగా 13 ఓట్లు వచ్చాయి. సెనేట్‌లో ప్రతిపక్షాలు చేసిన సవరణలకు సభ ఇంకా ఆమోదం తెలపలేదు. కానీ అవి పాస్ అవుతాయని ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించినందున ఇది లాంఛనప్రాయమేనని తెలుస్తోంది.టిక్ టాక్, ఫేస్ బుక్, స్నాప్ చాట్, రెడ్డిట్, ఎక్స్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను 16 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు వాడకూడదని ఈ చట్టం నిర్దేశిస్తుంది. 16 ఏళ్ల లోపు పిల్లలు ఈ వెబ్ సైట్ లలో ఖాతాలు కలిగి ఉండకుండా నిరోధించడం లో విఫలమైతే 33 మిలియన్ల అమెరికన్ డాలర్ల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ప్రైవసీ అడ్వకేట్లు, కొన్ని బాలల హక్కుల సంఘాల నుంచి ఈ నిషేధానికి వ్యతిరేకత ఎదురైనప్పటికీ 77 శాతం మంది ఈ చట్టాన్ని కోరుకున్నారని తాజా సర్వేలో వెల్లడైంది. దేశంలోని అతిపెద్ద వార్తాపత్రిక ప్రచురణకర్త రూపర్ట్ మర్డోక్ కు చెందిన న్యూస్ కార్ప్ నేతృత్వంలో ఆస్ట్రేలియా దేశీయ మీడియా "లెట్ దెమ్ బి కిడ్స్ " అనే ప్రచారంతో నిషేధానికి మద్దతు ఇచ్చింది. ఏదేమైనా, ఈ నిషేధం ప్రధాన మిత్రదేశం యునైటెడ్ స్టేట్స్ తో ఆస్ట్రేలియా సంబంధాలను దెబ్బతీస్తుంది, అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పరిపాలనలో ప్రధాన వ్యక్తి అయిన ఎక్స్ యజమాని ఎలాన్ మస్క్ ఈ నెలలో ఒక పోస్ట్ లో "ఆస్ట్రేలియన్లకు ఇంటర్నెట్ అందుబాటును నియంత్రించడానికి ఇది బ్యాక్ డోర్ మార్గంగా అనిపించింది" అని అన్నారు. అయితే యూట్యూబ్ ను స్కూళ్లలో ఉపయోగిస్తున్నందున నిషేధం నుంచి మినహాయించారు. వయోపరిమితి పరిశీలన పూర్తయ్యే వరకు ఈ చట్టాన్ని వాయిదా వేయాలని కంపెనీలు వాదించాయి. "ఇది గుర్రం ముందు బండి" అని డిజిటల్ ఇండస్ట్రీ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ సునీతా బోస్ అన్నారు. "మా వద్ద బిల్లు ఉంది, కానీ ఈ చట్టానికి లోబడి మొత్తం సేవలు ఉపయోగించాల్సిన సరైన పద్ధతుల గురించి ఆస్ట్రేలియా ప్రభుత్వం నుండి మాకు మార్గదర్శకత్వం లేదు" అని బోస్ అన్నారు.

యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాలు విడుదల

మొదటి స్థానంలో నిలిచిన రోహిత్ ధోండ్గే .. వరుసగా 2,3 స్థానాల్లో హర్షిత్ పాండే, లక్ష్మీకాంత్

న్యూఢిల్లీ, నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ యూపీఎస్సీ ఈఎస్ఈ మెయిన్స్ 2024 రాసిన అభ్యర్థుల మార్కులను గురువారం విడుదల చేసింది. యూపీఎస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ (మెయిన్) ఎగ్జామినేషన్, 2024కు హాజరైన అభ్యర్థులు యూపీఎస్సీ అధికారిక వెబ్సైట్ ద్వారా తమ మార్కులను చెక్ చేసుకోవచ్చు. యూపీఎస్సీ ఈఎస్ఈ మెయిన్స్ ఫలితాలు 2024 నవంబర్ 23న విడుదలయ్యాయి. మొత్తం 206 మంది అభ్యర్థుల నియామకానికి సిఫార్సు చేయగా, వారిలో 92 సివిల్ ఇంజనీరింగ్, 18 మెకానికల్ ఇంజనీరింగ్, 26 ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, 70 మంది ఇ అండ్ టి ఇంజనీరింగ్ అభ్యర్థులు ఉన్నారు. ఎంపికైన వారిలో జనరల్ కేటగిరీలో అత్యధికంగా 71 మంది, ఓబీసీల్లో 59 మంది, ఎస్సీల్లో 34 మంది, ఈడబ్ల్యూఎస్ లో 22 మంది, ఎస్టీల్లో 20 మంది ఉన్నారు. కాగా యూపీఎస్సీ ఈఎస్ఈ 2024 మెయిన్ లో ఉత్తీర్ణత సాధించిన వారిలో రోహిత్ ధోండ్గే మొదటి స్థానంలో నిలవగా, హర్షిత్ పాండే, లక్ష్మీకాంత్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. యూపీఎస్సీ ఇంజినీరింగ్ సర్వీసెస్ పరీక్ష జూన్ 2024లో జరిగింది, ఇంటర్వ్యూ లేదా పర్సనాలిటీ టెస్ట్ అక్టోబర్ 7, 8, 9, 10, 14, 15, 16, 17, 18, 21, 22, 23, 24, 25, నవంబర్ 4, 5, 6 తేదీల్లో జరిగింది. ఉదయం 9 గంటల నుంచి మొదటి షిఫ్ట్, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రెండో షిఫ్ట్ చొప్పున రెండు షిఫ్టుల్లో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ రిక్రూట్ మెంట్ డ్రైవ్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న సంస్థలో 251 ఖాళీలను భర్తీ చేయనుంది.

దక్షిణ కొరియాలో భీకర హిమపాతం

డజన్ల సంఖ్యలో విమానాలను రద్దు .. మంచు దుప్పటిలో సియోల్ నగరం

సియోల్,నవంబర్ 28 (ఋషి ప్రతినిధి): దక్షిణ కొరియా రాజధాని సియోల్ నగరంలో.. వరుసగా రెండో రోజు తీవ్ర స్థాయి హిమపాతం కురిసింది. దీంతో ఆ నగరం అంతా మంచు దుప్పటి పరిచినట్లు అయ్యింది. డజన్ల సంఖ్యలో విమానాలను రద్దు చేశారు. బోట్లు కూడా రద్దు అయ్యాయి. చలి తీవ్రత తట్టుకోలేక కనీసం అయిదు మంది మృతిచెంది ఉంటారని భావిస్తున్నారు. గడిచిన శతాబ్ద కాలంలో ఇంత భారీ స్థాయిలో హిమపాతం కురవడం ఇది మూడోసారి. రికార్డుల ప్రకారం 1907 నుంచి ఇప్పటి వరకు మూడుసార్లు మాత్రమే సియోల్‌లో ఈ స్థాయిలో మంచు కురిసింది. నగరంలోని అనేక ప్రాంతాల్లో సుమారు 40 సెంటీమీటర్ల మేర మంచు పేరుకుపోయింది. దీంతో దాదాపు 140 విమానాలను రద్దు చేశారు. గ్యాంగ్వాన్ ప్రావిన్సులోని వోంజు నగరంలో సుమారు 53 వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీకొన్నాయి. ఆ ఘటనలో 11 మంది గాయపడ్డారు. సియోల్‌లోని ప్రధాన విమానాశ్రయం ఇంచియాన్‌లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విమానాలు దాదాపు రెండు గంటల పాటు ఆలస్యంగా నడిచాయి. గియాంగి ప్రావిన్సులో ఉన్న వందలాది స్కూళ్లను మూసివేశారు. పొరుగుదేశమైన ఉత్తర కొరియాలో కూడా తీవ్ర స్థాయిలో మంచు కురిసింది. సుమారు 10 సెంటీమీటర్ల మేర మంచు పేరుకుపోయింది.

మోహన్‌బాబు, నాని మధ్య పారడైజ్

సరిపోదా శనివారం సినిమా సక్సెస్‌తో ఫుల్ జోష్ మీదున్నాడు టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నటిస్తోన్న2. హింస, రక్తపాతం, తుపాకులు. గ్లోరీ, ఒక మనిషి.. అంటూ ది ప్యారడైజ్ టైటిల్ లుక్ విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్న ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. త్వరలోనే నాని సెట్స్‌లో జాయిన్ కాబోతున్నాడు. కాగా ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు మెయిన్ విలన్‌గా కనిపించబోతున్నాడట. అంతేకాదు మరో పాపులర్ తెలుగు యాక్టర్ కీ రోల్‌లో నటిస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఇంతకీ ఎవరా నటుడనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై మోహన్ బాబు-నాని పోరు ఎలా ఉండబోతున్నది సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. హై ఎనర్జిటిక్ యాక్షన్ ప్యాక్డ్ రోల్‌లో కనిపించబోతున్నాడట. భారీ స్థాయిలో రాబోతున్న ఈ సినిమా హీరోయిన్, ఇతర వివరాలకు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

వివాహం అప్పుడే..!

యువ హీరో అక్కినేని అఖిల్ త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్న విషయం తెలిసిందే. ఆయన నిశ్చితార్థం జైనబ్ రవ్జీతో ఈనెల 26న ఘనంగా జరిగింది. ఈ విషయాన్ని అఖిల్ తండ్రి, అగ్ర నటుడు నాగార్జున మంగళవారం తన సోషల్‌మీడియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో అక్కినేని అభిమానులు తెగ ఖుషీ అవుతున్నారు. ఇప్పుడు వీరి వివాహం ఎప్పుడు ఉంటుందా

అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య వివాహం శోభితతో డిసెంబర్ 4వ తేదీన అంగరంగ వైభవంగా జరగనున్న విషయం తెలిసిందే. హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో వివాహ వేడుకకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో అఖిల్, నాగ చైతన్య పెళ్లిళ్లు ఒకేసారి చేస్తారంటూ ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో దీనిపై నాగార్జున తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఇద్దరి వివాహాలకు కొంత సమయం ఉంటుందని స్పష్టం చేశారు. అఖిల్ వివాహం వచ్చే ఏడాది ప్లాన్ చేస్తున్నట్లు వెల్లడించారు. 'అఖిల్ విషయంలో నేను చాలా సంతోషంగా ఉన్నాను. అతనికి కాబోయే భార్య జైనబ్ ఒక మంచి, అందమైన అమ్మాయి. వారు ఇద్దరూ తమ జీవితాలను కలిసి గడపాలని నిర్ణయించుకున్నారు. అందుకు మేమంతా సంతోషిస్తున్నాం. వీరి వివాహం 2025లో జరుగుతుంది' అని ఓ ఇంటర్వ్యూలో నాగార్జున వివరించారు.

థ్యాంక్యూ కేరళ: బన్నీ

'పుష్ప-2 ది రూల్' మూవీ ప్రమోషన్స్ యమా జోరుగా సాగుతున్నాయి. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న ఈ చిత్రంపై ఓ రేంజ్‌లో అంచనాలు నెలకొని ఉన్నాయి. ఇండియాస్ బిగ్గెస్ట్ ఫిలింగా రూపొందిన ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నట విశ్వరూపం చూసేందుకు అంతా సిద్ధమవ్వండి అంటూ చిత్రయూనిట్ సైతం చెబుతోంది. బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభ, ఆయన క్లాస్ టేకింగ్‌తో ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ చిత్రంగా నిలవడమే కాకుండా.. మరిన్ని అవార్డులను తెచ్చిపెడుతుందని అంతా భావిస్తున్నారు. ఈ సినిమాను సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మాతలు. డిసెంబరు 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఇప్పటికే బీహార్‌లోని పాట్నాలో జరిగిన 'పుష్ప-2' ట్రైలర్ లాంచ్ వేడుక ఇండియా మొత్తం హాట్‌టాపిక్‌గా నిలవగా.. చెన్నయ్‌లో జరిగిన వైల్డ్ ఫైర్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్‌గా నిలిచింది. ఐకాన్ స్టార్ ఎక్కడికి వెళితే అక్కడ ఆయన అభిమానులు గ్రాండ్ వెల్‌కమ్ చెబుతున్నారు. తాజాగా ఈ చిత్రం మరో గ్రాండ్ ఈవెంట్ కేరళలోని కొచ్చిలో ఎంతో ఘనంగా నిర్వహించారు మేకర్స్. కేరళలో మల్లు అర్జున్‌గా అత్యధిక అభిమానులు ఉన్న తెలుగు హీరోగా పేరున్న అల్లు అర్జున్‌కు అక్కడ అశేష జనాదరణ లభించింది. ఐకాన్ స్టార్ కోసం ఈ వేడుకకు భారీగా జనాలు తరలి రావడం విశేషం. ఇక ఈ కార్యక్రమంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ.. థ్యాంక్యూ కేరళ. మీ అడాప్టెడ్ సన్ మల్లు అర్జున్‌కు మీరిచ్చిన ఈ గ్రాండ్ వెలకమ్ మరిచిపోలేను. గత 20 ఏళ్ల నుంచి మీరు నాపై ప్రేమ చూపిస్తున్నారు. ఈ సినిమా నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం. ఈ చిత్రంలో మలయాళ గొప్ప నటుడు ఫహద్ ఫాజిల్‌తో పనిచేయడం ఆనందంగా వుంది. ఈ సినిమాలో ఆయన నటన చూసి మీరంతా గర్వపడతారు. నా సినిమా కోసం మీరు మూడేళ్లుగా వెయిట్ చేస్తున్నారని తెలుసు. తప్పకుండా ఇక నుంచి తొందరగా సినిమాలు చేస్తాను. ఈ సినిమాలో రష్మికా తన నటనతో మెప్పిస్తుంది. రష్మికతో పనిచేయడం ఎంతో కంఫర్ట్‌గా అనిపించింది. సుకుమార్ నా కెరీర్‌లో 'ఆర్య'ను ఇచ్చాడు. 'ఆర్య' చిత్రంతోనే నా మార్కెట్ కేరళలో స్టార్ట్ అయ్యింది. దర్శకుడు సుకుమార్ వల్లే నేను మీకు దగ్గరయ్యాను. నా కెరీర్‌లో దేవిశ్రీప్రసాద్ ఎన్నో సూపర్‌హిట్ సాంగ్స్ ఇచ్చాడు. నా చిత్రానికి పనిచేసిన మలయాళీ రైటర్స్ అందరికీ కూడా చాలా థ్యాంక్స్. మైత్రీ నవీన్, రవి, చెర్రీల సపోర్ట్ వల్ల ఈ సినిమా సాధ్యమైంది.

తలైవా బర్త్‌డే గిఫ్ట్.. జైలర్-2 షూటింగ్ షురూ..!

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్- కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ కాంబోలో వచ్చిన జైలర్ బాక్సాఫీస్ ఏ స్థాయిలో షేక్ చేసిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ సూపర్ హిట్ చిత్రానికి సీక్వెల్ జైలర్ 2 కూడా వస్తుందని తెలిసిందే. చాలా రోజుల తర్వాత ఆసక్తికర వార్త ఒకటి తెరపకి వచ్చింది. సీక్వెల్ షూటింగ్‌కు అంతా రెడీ అయినట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. తాజా టాక్ ప్రకారం జైలర్ 2 ప్రోమో షూట్‌ను డిసెంబర్ 5న జరుపనున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు తలైవా పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 12న జైలర్ 2 ప్రోమోతోపాటు కూలీ న్యూ లుక్ పోస్టర్‌ను విడుదల చేసేందుకు రెడీ అవుతున్నట్టు సమాచారం. ఇదే నిజమైతే అభిమానులు, మూవీ లవర్స్‌కు పండగే అని చెప్పొచ్చు. జైలర్ 2 స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని ఇప్పటికే నెల్సన్ దిలీప్ కుమార్ క్లారిటీ ఇచ్చాడని తెలిసిందే. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి , మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారు. మరి వీరంతా సీక్వెల్‌లో కూడా ఉంటారా..? అనేది తెలియాల్సి ఉంది. దీనిపై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. రజినీకాంత్ మరోవైపు లోకేశ్ కనగరాజ్ డైరెక్ట్ చేస్తున్న కూలీ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ మూవీ 2025లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

ఓటీటీలో కిరణ్ అబ్బవరం క

టాలీవుడ్ యువ హీరో కిరణ్ అబ్బవరం రీసెంట్‌గా క సినిమాతో ప్రేక్షకులను పలుకరించాడని తెలిసిందే. 1970 ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం నేపథ్యంలో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా పాన్ ఇండియా కథాంశంతో వచ్చిన ఈ చిత్రం ఈ మూవీ తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా రిలీజై హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ మూవీని థియేటర్లలో మిస్సయిన వారి కోసం డిజిటల్ ఎంట్రీ అప్‌డేట్ వచ్చేసింది. ప్రస్తుతం క పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రేక్షకులకు అద్భుతమైన విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు క డాల్బీ విజన్‌లో సందడి చేస్తుండటం విశేషం. ఈటీవీ విన్‌లో డాల్బీ విజన్‌లో స్ట్రీమింగ్ అవుతున్న తొలి సినిమాగా అరుదైన ఫీట్ నమోదు చేసింది క. ఇంకేంటి మరి డాల్బీ విజన్‌లో మీరూ చూసేయండి. సుజిత్-సందీప్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో 2018 ఫేం తన్వి రామ్, గం గం గణేశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషించారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కించిన ఈ మూవీకి శ్యామ్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడు.

టీంని మిస్ అవుతున్నా

పుష్ప-2' షూటింగ్‌ను గత సోమవారం రోజున ముగించిన విషయం తెలిసిందే. దాదాపు రెండు సంవత్సరాలుగా సాగిన షూటింగ్‌కు ఆ రోజు గుమ్మడికాయ కొట్టేశారు. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పాన్ ఇండియా చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా షూటింగ్ తాలూకు జ్ఞాపకాలను తలచుకొని ఉద్వేగానికి గురైంది కథానాయిక రష్మిక మందన్న. షూటింగ్ చివరి రోజు ఇక తాను సెట్‌లోకి రాలేనని తెలిసి ఎమోషనల్‌గా ఫీలయ్యానని రష్మిక మందన్న తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పేర్కొంది. 'నవంబర్ 25 నా జీవితంలో భావోద్వేగభరితమైన రోజు. షూటింగ్ చివరి రోజు అని తెలిసి చాలా బాధపడ్డాను. ఆఖరి రోజు ఓ స్పెషల్‌సాంగ్ షూట్ చేశాం. రాత్రి వరకూ సెట్‌లోనే ఉన్నా. గత ఐదేళ్లుగా ఈ టీమ్‌తో కలిసి ప్రయాణం చేస్తున్నా కాబట్టి అది సెట్‌లాగా అనిపించలేదు. అది నా ఇల్లులా మారింది. అప్పటివరకు సినిమా కోసం పడిన కష్టం, షూట్ సమయంలోని ఎన్నో జ్ఞాపకాలు ఒక్కసారిగా కళ్లముందు కదలాడాయి. షూటింగ్ పూర్తయిందనే సంతోషం ఓ వైపు, సెట్‌ను విడిచిపోతున్నానే బాధ మరో వైపు..ఇలా ఎన్నో భావోద్వేగాలతో నా మనసు నిండిపోయింది. టీమ్ అందరిని మిస్ అవుతున్నాననే బాధతో ఒక్కసారిగా కన్నీళ్లొచ్చాయి. నేను చాలా రోజుల తర్వాత ఏడ్చాను. అలా ఎందుకు ఫీల్ అయ్యానో అర్థం కాలేదు. గొప్ప టీమ్‌తో పనిచేసినప్పుడు వారితో తెలియని అనుబంధం ఏర్పడుతుంది. ఆ ఫీలింగే నన్ను కదిలించింది' అని రష్మిక తన పోస్ట్‌లో పేర్కొంది.



వరుసగా 9 చిత్రాలు

నవంబర్ చివరి శుక్రవారమైన 29వ తేదీ ఏకంగా తొమ్మిది చిత్రాలు విడుదల కానున్నాయి. ఈ నెల 22న ఐదుకుపైగా చిత్రాలు విడుదలయ్యాయి. వీటిలో అనేక చిత్రాలు విడుదలైంది తెలియను కూడా తెలియదు. థియేటర్ల నుంచి తీసివేసిన విషయం కూడా ప్రేక్షకులకు తెలియదు. ఈ నేపథ్యంలో ఈ నెల 29వ తేదీ మరో 9 చిత్రాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. ఇంతకీ ఇది ఏ ఇండస్ట్రీలో అనుకుంటున్నారా? కోలీవుడ్ ఇండస్ట్రీలో. ఈ నెల 29వ తేదీన విడుదల అయ్యేందుకు 9 చిత్రాలు లైన్‌లో ఉన్నప్పటికీ.. ఆ సమయానికి తగినన్ని థియేటర్లు లభించక ఎన్ని చిత్రాలు వాయిదా పడతాయో చూడాల్సి ఉంది. ఇప్పటివరకు వచ్చే శుక్రవారం విడుదలయ్యే చిత్రాల లిస్ట్ చూస్తే.. 'అందనాల్', 'దబ్బాంకుత్తు', 'మాయన్', 'మిస్ యూ', 'సొర్గవాసల్', 'పరమన్', 'సైలెంట్', 'తిరుంబిపార్', 'సాదువన్' మూవీలున్నాయి. వీటిలో ఒకప్పుడు లవర్‌బాయ్‌గా గుర్తింపు పొందిన సిద్ధార్థ్ - ఆషికా రంగనాథ్ నటించిన 'మిస్ యూ', ఆర్జే బాలాజీ, సానియ అయ్యప్పన్ నటించిన 'సొర్గవాసల్' ఉన్నాయి. ఈ రెండు చిత్రాలు మాత్రం ఎక్కువ థియేటర్లలో విడుదలకానున్నాయి.

బుమ్రాను ఊరిస్తోన్న వరల్డ్ రికార్డ్

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించనున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న బుమ్రాను వరల్డ్ రికార్డ్ ఊరిస్తోంది. మరో వికెట్ తీస్తే ఈ ఏడాది టెస్ట్‌ల్లో 50 వికెట్లు పూర్తి చేసుకోనున్నాడు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా చరిత్రకెక్కనున్నాడు. ప్రస్తుతం బుమ్రా 49 వికెట్లతో కొనసాగుతున్నాడు. ఈ ఏడాది ఇప్పటి వరకు 10 మ్యాచ్‌లు ఆడిన బుమ్రా 3.04 ఎకానమీతో 49 వికెట్లు తీసాడు. ఇందులో మూడు సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో ఇటీవల ముగిసిన తొలి టెస్ట్‌లో బుమ్రా 8 వికెట్లతో సత్తా చాటాడు. ఈ మ్యాచ్‌కు రోహిత్ శర్మ దూరంగా ఉండటంతో బుమ్రానే భారత జట్టును నడిపించాడు. పిచ్‌ను సరిగ్గా రీడ్ చేసిన బుమ్రా.. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై ఆస్ట్రేలియా బౌలర్లు చెలరేగడంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకే కుప్పకూలింది. అనంతరం భారత బౌలర్లు అసాధారణ ప్రదర్శనతో ఆసీస్ 104 పరుగులకే ఆలౌట్ చేశారు. బుమ్రా ఐదు వికెట్లతో సత్తా చాటగా.. హర్షిత్ రాణా మూడు, సిరాజ్ రెండు వికెట్లు పడగొట్టాడు. 46 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్.. కోహ్లీ, యశస్వి జైస్వాల్ శతకాలతో ఆసీస్ ముందు 534 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. పిచ్ ఫ్లాట్‌గా మారడంతో భారత బ్యాటర్లు చెలరేగారు. అయితే అదే ఫ్లాట్ వికెట్‌పై భారత బౌలర్లు ప్రత్యర్థి బ్యాటర్లకు ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు. బుమ్రా, సిరాజ్ మూడేసి వికెట్లతో చెలరేగడంతో ఆసీస్ 238 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని చవిచూసింది. వాషింగ్టన్ సుందర్ రెండు వికెట్లు పడగొట్టగా.. నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా తలో వికెట్ తీసారు. దాంతో ఆసీస్ 295 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఆసీస్ గడ్డపై భారత్‌కు ఇదే అతిపెద్ద విజయం. ఇరు జట్ల మధ్య డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ వేదికగా రెండో టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో బుమ్రా ఒక్క వికెట్ తీసినా.. ఈ ఏడాది 50 వికెట్ల మైలురాయిని అందుకుంటాడు. ఈ మ్యాచ్‌కు ముందు భారత్.. ఆసీస్ దేశవాళీ టీమ్ ప్రైమ్ మినిస్టర్స్ ఎలెవన్‌తో ప్రాక్టీ మ్యాచ్ ఆడనుంది. నవంబర్ 30న ప్రారంభం కానున్న ఈ వామప్ మ్యాచ్ రెండు రోజుల పాటు జరగనుంది.

28 బంతుల్లోనే సెంచరీ బాదేశాడు..!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 మెగా వేలంలో స్టార్ ప్లేయర్స్‌తో పాటు కొంతమంది అనామకులు కూడా అమ్ముడుపోయారు. కానీ కొందరు టాలెంటెడ్ యంగ్‌స్టర్స్‌ను ఫ్రాంచైజీలు పక్కన పెట్టాయి. ఇలా అమ్ముడు పోని ఒక క్రికెటర్ 28 బంతుల్లోనే సెంచరీ కొట్టి.. ప్రపంచ రికార్డు క్రియేట్ చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 మెగా వేలంలో స్టార్ ప్లేయర్స్‌తో పాటు కొంతమంది అనామకులు కూడా అమ్ముడుపోయారు. కానీ కొందరు టాలెంటెడ్ యంగ్‌స్టర్స్‌ను ఫ్రాంచైజీలు పక్కన పెట్టాయి. ఇలా అమ్ముడు పోని ఒక క్రికెటర్ 28 బంతుల్లోనే సెంచరీ కొట్టి.. ప్రపంచ రికార్డు క్రియేట్ చేశాడు. అతడు ఎవరో కాదు, 26 ఏళ్ల గుజరాత్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఉర్విత్ పటేల్. సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీలో ఉర్విత్ పటేల్ రెచ్చిపోయాడు. గుజరాత్ తరఫున ఆడుతున్న ఈ యంగ్ బ్యాటర్, త్రిపురపై కేవలం 28 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. టీ20 క్రికెట్‌లో ఓ ఇండియన్ బ్యాటర్‌కు ఇదే ఫాస్టెస్ట్ సెంచరీ. ప్రపంచ క్రికెట్‌లో ఓవరాల్‌గా రెండో ఫాస్టెస్ట్ టీ20 సెంచరీ. అతడు కేవలం ఒక్క బాల్ తేడాతో వరల్డ్ రికార్డ్ మిస్ అయ్యాడు. టీ20లో ఫాస్టెస్ట్ సెంచరీ సాధించిన క్రికెటర్ రికార్డు ఎస్టోనియా క్రికెటర్ సాహిల్ చౌహాన్ పేరుతో ఉంది. అతడు సైప్రస్‌పై కేవలం 27 బంతుల్లోనే శతకం బాదాడు. ఈ లిస్టులో ఉర్విత్ సెకండ్ ప్లేస్‌లో ఉన్నాడు. అయితే ఇండియన్ బ్యాటర్స్‌లో ఉర్విల్ కంటే ముందు ఫాస్టెస్ట్ టీ20 సెంచరీ రికార్డు రిషబ్ పంత్ పేరుతో ఉండేది. అతడు 2018లో హిమాచల్ ప్రదేశ్‌పై 30 బంతుల్లోనే ఈ ఘనత సాధించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా బుధవారం త్రిపురతో జరిగిన గ్రూప్-%దీ% మ్యాచ్‌లో ఉర్విల్ రెచ్చిపోయాడు. ముందు బ్యాటింగ్ చేసిన త్రిపుర, 20 ఓవర్లలో 8 వికెట్లకు 155 స్కోర్ చేసింది. అయితే ఛేజింగ్‌లో ఉర్విల్ ఎదురు దాడికి గుజరాత్ 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 10.2 ఓవర్లలోనే 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇన్నింగ్స్‌లో 35 బంతుల్లో 7 ఫోర్లు 12 సిక్సర్లు కొట్టిన ఉర్విల్, 113 నాటౌట్‌గా నిలిచాడు. అతడి స్ట్రైక్ రేట్ 322 కంటే ఎక్కువ ఉండటం విశేషం. ఉర్విల్‌కు డొమెస్టిక్ టీ20 కెరీర్‌లో ఇదే ఫస్ట్ సెంచరీ. ఐపీఎల్ 2025 వేలంలో రూ. 30 లక్షల బేస్ ప్రైస్‌తో లిస్ట్ అయిన ఉర్విల్ పటేల్‌ను ఎవరూ కొనలేదు. అతడిపై బిడ్ వేసేందుకు ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపలేదు. అయితే ఆక్షన్ జరిగిన రెండు రోజుల తర్వాత ఆడిన మ్యాచ్‌లో అతడు కసిగా ఆడాడు. తద్వారా తనను లైట్ తీసుకున్న ఫ్రాంచైజీలు తప్పు చేశాయనే మెసేజ్ పంపాడు. గతంలో లిస్ట్ %ూ% క్రికెట్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన రెండో ఇండియన్ క్రికెటర్‌గా ఉర్విల్ రికార్డు క్రియేట్ చేశాడు. సరిగ్గా ఒక సంవత్సరం తర్వాత (నవంబర్ 27న) మళ్లీ టీ20లో ఫాస్టెస్ట్ సెంచరీ కొట్టిన ఇండియన్ బ్యాటర్‌గా నిలిచాడు. గత ఏడాది అతడు 41 బంతుల్లో సెంచరీ చేశాడు. నిన్నటి ఇన్నింగ్స్‌లో మాత్రం 28 బంతుల్లోనే మూడంకెల స్కోర్ అందుకున్నాడు.

వేలంలో అర్జున్ టెండూల్కర్‌కి నిరాశే



ఐపీఎల్ 2025కి ముందు నిర్వహించిన మెగా ఆక్షన్ ముగిసింది. సౌదీ అరేబియాలోని జెద్దా నగరంలో రెండు రోజుల పాటు జరిగిన వేలంలో 10 ఫ్రాంచైజీలు 182 మంది ప్లేయర్ల కోసం ఏకంగా రూ.639.15 కోట్లు ఖర్చు చేశాయి. ఈ ఆక్షన్‌లో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ అమ్ముడుపోతాడా లేదా అనే సస్పెన్స్ చివరి నిమిషం వరకు కొనసాగింది. ఎందుకంటే ఆక్షన్‌కు కొద్ది రోజుల ముందు జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అర్జున్ దారుణంగా ఫెయిలయ్యాడు. గోవా తరఫున ముంబైతో జరిగిన మ్యాచ్‌లో 4 ఓవర్లలో 48 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. అతన్ని ఏ ఫ్రాంచైజీ అయినా కొనుగోలు చేస్తుందా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. చివరికి అతడ్ని ముంబై టీం కొనుగోలు చేసి ఆశ్చర్యపరిచింది. ముంబై అర్జున్‌ను బేస్ ధరైన రూ.30 లక్షలకే తిరిగి టీమ్‌లో చేర్చుకుంది. అంతకుముందు అతన్ని ముంబై రిలీజ్ చేసింది. నిన్న జరిగిన యాక్సిలరేటెడ్ రౌండ్‌లో అర్జున్‌ను ఇతర ఫ్రాంచైజీలు ఏవీ కొనుగోలు చేయలేదు. దీంతో అర్జున్ ఐపీఎల్ కెరీర్ ఖతం అని ఫ్యాన్స్ అనుకున్నారు. అయితే ముంబై ఫ్రాంచైజీ అమ్ముడుపోని అర్జున్‌ను బిడ్డింగ్ వార్‌లోకి రీఇంట్రడ్యూస్ చేయాలని ఐపీఎల్ ఆక్షన్ కమిటీకి స్పెషల్ రిక్వెస్ట్ చేసింది. అలా మళ్లీ వేలంలోకి వచ్చిన అర్జున్‌ను కొనుగోలు చేసింది.నిజానికి అర్జున్ బ్యాటింగ్, బౌలింగ్ రెండు డిపార్ట్‌మెంట్స్‌లోనూ సత్తా చాటే ప్రయత్నం చేస్తున్నాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 17 మ్యాచ్‌లలో 37 వికెట్లు తీశాడు. అతని బెస్ట్ బౌలింగ్ పర్ఫామెన్స్ 5/25. టీ20 ఫార్మాట్‌లో 26 వికెట్లు తీశాడు. ఇందులో ఈ ప్లేయర్ బెస్ట్ రికార్డ్ 4/10. బ్యాటింగ్ విషయానికి వస్తే, ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 120 పరుగులు చేశాడు. టీ20 ఫార్మాట్‌లో అతని స్ట్రైక్ రేటు 122.98. అర్జున్ ఐపీఎల్ కెరీర్ ముంబై టీమ్‌లోనే నెట్ బౌలర్‌గా ప్రారంభమైంది. 2021లో రూ.20 లక్షలకు ముంబై అతన్ని కొనుగోలు చేసింది. కానీ 2021, 2022 సీజన్లలో ఎక్కువగా బెంచ్‌పైనే ఉన్నాడు. 2023లో నాలుగు మ్యాచ్‌లు, 2024లో ఒక మ్యాచ్ ఆడి మొత్తం మూడు వికెట్లు తీశాడు అర్జున్‌ను ముంబై ఎందుకు కొనుగోలు చేసిందనే విషయంపై క్రికెట్ అభిమానులు, విమర్శకుల నుంచి మిక్స్‌డ్ రియాక్షన్స్ వస్తున్నాయి.

బీసీసీఐ పర్యవేక్షణలో షమీ

టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) డెడ్ లైన్ విధించినట్లు తెలుస్తోంది. చీలమండ గాయంతో ఏడాది పాటు ఆటకు దూరంగా ఉన్న షమీ.. ఇటీవలే రంజీ ట్రోఫీతో పునరాగమనం చేశాడు. ప్రస్తుతం సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఆడుతున్నాడు. ఈ రెండు టోర్నీల్లో షమీ మెరుగైన ప్రదర్శన చేయడంతో టీమిండియాలోకి పునరాగమనం చేస్తాడని అంతా అనుకున్నారు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ రెండో టెస్ట్ లేదా మూడో టెస్ట్‌కు షమీ అందుబాటులోకి వస్తాడని కూడా వార్తలు వచ్చాయి. కానీ షమీకి బీసీసీఐ రెండు కండీషన్స్ పెట్టిందని, డెడ్‌లైన్‌లోగా వాటిని

అందుకుంటేనే అతను ఆసీస్ పర్యటకు వెళ్తాడని మరో ప్రచారం తెరపైకి వచ్చింది. ప్రస్తుతం షమీ అధిక బరువు ఉన్నాడని, అతను ఆసీస్ పర్యటనకు వెళ్లాలంటే బరువు తగ్గాలని, పూర్తి ఫిట్‌నెస్ సాధించాలని ఓ బీసీసీఐ అధికారి తెలిపాడు. 'బీసీసీఐ వైద్యబృందం నిరంతరం మహమ్మద్ షమీని పర్యవేక్షిస్తోంది. అతను ఎలా బౌలింగ్ చేస్తున్నాడనే విషయాన్ని గమనిస్తోంది. మెడికల్ టీమ్ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్(ఎన్ఓసీ) వస్తేనే షమీ రీఎంట్రీపై బీసీసీఐ ఓ నిర్ణయానికి రానుంది. రంజీ ట్రోఫీతో పాటు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో షమీ బౌలింగ్‌పై బీసీసీఐ ఫోకస్ పెట్టింది. కానీ టీ20ల్లో నాలుగు ఓవర్ల స్పెల్ కాబట్టి అతని ఫిట్‌నెస్‌పై తుది నిర్ణయం తీసుకునే అవకాశం లేదు. అతడు టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వాలంటే రెండు విషయాల్లో పాస్ అవ్వాల్సిందే. డిసెంబర్ రెండో వారం లోపే ఆ టెస్ట్‌లను క్లియర్ చేయాలి. ప్రస్తుతం షమీ అధిక బరువుతో ఉన్నాడు. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లాలంటే అతను బరువు తగ్గాలి. పూర్తి స్థాయి ఫిట్‌నెస్ సాధించాలి. వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఉ

రెండో టెస్టుకు ఆస్ట్రేలియా జట్టు ప్రకటన

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆరంభ మ్యాచ్‌లో ఘోర పరాజయం చవిచూసిన ఆస్ట్రేలియా రెండో టెస్టుకు జట్టును ప్రకటించింది. ప్యాట్ కమిన్స్ సారథ్యంలో 14 మందితో కూడిన జట్టును వెల్లడించింది. తొలి టెస్టు జట్టుకు ఎంపికైన ఆటగాళ్లతో పాటు అదనంగా ఆల్‌రౌండర్ బ్యూ వెబ్‌స్టర్ ఎంపికయ్యాడు. వెబ్‌స్టర్‌కు తొలిసారి క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) నుంచి పిలుపు దక్కింది.పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా చేతిలో 295 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా ఓటమిపాలైన విషయం తెలిసిందే. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో నిలవాలంటే భారత్‌తో పాటు ఆసీస్‌కు ఈ సిరీస్ ఎంతో కీలకం. టాస్ ఓడి తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాను 150 పరుగులకే ఆలౌట్ చేసినప్పటికీ.. భారత బౌలర్ల ముందు తమ బ్యాటర్లు నిలవలేక మ్యాచ్‌పై ఆస్ట్రేలియా పట్టు చేజార్చుకుంది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి సెంచరీలు బాదడంలో బౌలర్లు నిస్సహాయంగా కనిపించారు.అయితే పెర్త్ టెస్టులో మిచెల్ మార్ష్ 17 ఓవర్లు బౌలింగ్ చేశాడు. గత మూడేళ్లలో ఓ టెస్టులో మార్ష్ అత్యధిక ఓవర్లు బౌలింగ్ వేయడం ఇదే ప్రథమం. దీంతో మిచెల్ మార్ష్ ఫిట్‌నెస్‌పై ఆందోళన నేపథ్యంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ వెబ్‌స్టర్‌ను ఎంపిక చేసింది. గత రెండు సీజన్లలో వెబ్‌స్టర్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేస్తున్నాడు. సర్ గార్‌ఫీల్డ్ సోబెర్స్ తర్వాత షెఫీల్డ్ షీల్డ్ చరిత్రలో ఓ సీజన్‌లో 900ం పరుగులు, 30 వికెట్లు పడగొట్టినన ప్లేయర్‌గా వెబ్‌స్టర్ నిలిచాడు. కాగా, ప్రధాన పేస్ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ శస్త్రచికిత్స చేయించుకుని జట్టుకు దూరమవ్వడంతో మిచెల్ మార్ష్‌కు పనిభారం పెరిగిన విషయం తెలిసిందే. అయితే రెండో టెస్టుకు మార్ష్ తుదిజట్టులో కొనసాగే అవకాశం ఉంది. కానీ ఆల్‌రౌండర్‌గా కాకుండా బ్యాటర్‌గా మాత్రమే ఎంపికయ్యే ఛాన్స్ ఉంది. డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ వేదికగా రెండో టెస్టు ప్రారంభం కానుంది. పింక్ బాల్‌తో జరగనున్న ఈ డే/నైట్ టెస్టు భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది.

రెండో టెస్టుకు ఎంపికైన ఆస్ట్రేలియా:

పాట్ కమిన్స్ (కెప్టెన్), స్కాట్ బొలాండ్, అలెక్స్ కేరీ, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్, నాథన్ లైయన్, మిచెల్ మార్ష్, నాథన్ మెకీస్వీనే, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్.

ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ షెడ్యూల్

నవంబర్ 22-26: తొలి టెస్టు- పెర్త్ (ఉదయం 7.30) - భారత్ విజయం
డిసెంబర్ 06-10: రెండో టెస్టు (డే/నైట్)- అడిలైడ్ (ఉదయం 9.30)
డిసెంబర్ 14-18: మూడో టెస్టు- బ్రిస్బేన్ (ఉదయం 5.50)
డిసెంబర్ 26-31: నాలుగో టెస్టు- మెల్‌బోర్న్ (ఉదయం 5 గంటలకు)
జనవరి 03-08: అయిదో టెస్టు- సిడ్నీ (ఉదయం 5 గంటలకు).

విలియమ్సన్ సెంచరీ మిస్

గాయం నుంచి కోలుకుని తిరిగొచ్చిన న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ తృటిలో సెంచరీ కోల్పోయాడు. స్వదేశంలో హాగ్లీ ఓవల్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో 93 పరుగుల వద్ద ఔటై శతకాన్ని చేజార్చుకున్నాడు. సెప్టెంబర్‌లో శ్రీలంక పర్యటనలో కేన్ మామ గాయపడిన విషయం తెలిసిందే. దీంతో టీమిండియాతో టెస్టు సిరీస్‌కు కూడా దూరమయ్యాడు. రెండు నెలల అనంతరం పూర్తిస్థాయిలో కోలుకున్న విలియమ్సన్ ఇంగ్లండ్ సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. విలియమ్సన్ 197 బంతుల్లో 93 పరుగులు చేశాడు. పది బౌండరీలు బాదాడు. అయితే శతకానికి చేరువలో అట్కిన్సన్ వేసిన ఎక్స్‌ట్రా బౌన్స్‌ను అంచనా వేయడంలో విఫలమైన కేన్ బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో క్రాలే చేతికి చిక్కాడు. గత ఆరేళ్లలో టెస్టుల్లో విలియమ్సన్ 90ల్లో ఔటవ్వడం ఇదే ప్రథమం. 2018 తర్వాత తన 13.. 90ం స్కోర్లు శతకాలుగానే మార్చాడు. కాగా, విలియమ్సన్‌తో పాటు కెప్టెన్ టామ్ లాథమ్ (47బీ 54

బంతుల్లో, 6 ఫోర్లు), గ్లెన్ ఫిలిప్స్ (41 బ్యాటింగ్‌బీ 58 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్) రాణించడంతో తొలి రోజు ఆట ముగిసేసరికి న్యూజిలాండ్ 83 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయి 319 పరుగులు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన న్యూజిలాండ్ ఆదిలోనే వికెట్ కోల్పోయింది. ఓపెనర్ డెవాన్ కాన్వేను (2బీ 8 బంతుల్లో) అట్కిన్సన్ ఔట్ చేశాడు. మరో ఓపెనర్ టామ్ లాథమ్‌తో కలిసి వన్‌డౌన్‌లో వచ్చిన విలియమ్సన్ ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. టామ్ లాథమ్, రచిన్ రవీంద్ర (34బీ 49 బంతుల్లో, 3 ఫోర్లు), డారిల్ మిచెల్ (19బీ 47 బంతుల్లో)లతో కలిసి వరుసగా అర్ధశతక భాగస్వామ్యాలు నమోదు చేశాడు.

మైనారిటీలపై మారణహోమం

బంగ్లాదేశ్‌లో అల్లర్లు మొదలైంది ఒక రాజకీయ అంశంపై.. కానీ ఇప్పుడా అల్లర్లు ఒక జాతిని తుడిచిపెట్టాలనే లక్ష్యంతో సాగుతోంది. హిందూ మైనారిటీలే లక్ష్యంగా తీవ్రస్థాయిలో దాడులు జరుగుతున్నాయి. ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాను దించివేసేందుకు మొదలైన అల్లర్లు.. ఇప్పుడు ఆ దేశ మైనారిటీలు అయిన హిందువులు, హిందూ దేవాలయాలపై కొనసాగుతున్నాయి. ఏ ఆలయం కనిపిస్తే ఆ ఆలయాన్ని ఛాందసవాదులు ధ్వంసం చేస్తున్నారు.

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఇస్కాన్ ప్రతినిధి చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టు మరింత అగ్గి రాజేసింది. ఆయనను అరెస్టు చేసేందుకు బంగ్లాదేశ్ ప్రభుత్వం పెద్ద స్కెచ్చే వేసింది. బంగ్లాదేశీ జాతీయ పతాకాన్ని అవమానించారు అని పేర్కొంటూ దేశద్రోహం నేరం మోపింది. అరెస్టు చేసి, బెయిల్ ఇవ్వకుండా కస్టడీకి పంపింది. ఇక.. శాంతికి మూలమైన ఇస్కాన్‌పై నిషేధం విధించనున్నట్లు తెలిపింది. అక్కడి హైకోర్టులో ఓ పిటిషన్ కూడా దాఖలు చేసింది. ప్రపంచ దేశాల్లో లక్షల మందికి ఆధ్యాత్మిక బోధనలు చేస్తూ, శాంతి ప్రవచనాలు బోధించే ఈ సంస్థ.. బంగ్లాదేశ్‌లో మాత్రం రాడికల్ సంస్థ అయ్యిందా? మత ఛాందసవాద సంస్థ అయ్యిందా? మరి హిందూ దేవాలయాలే లక్ష్యంగా జరిగే దాడులు చేస్తున్నది ఎవరు? మత ఛాందసవాదులు కాదా? దీనికి బంగ్లాదేశ్ ప్రభుత్వం హిందువులకు సమాధానం చెప్పే తీరాలి. ఐరోపా, అమెరికా దేశాల్లో వీధివీధిన వెలిసిన ఈ ఇస్కాన్.. బంగ్లాదేశ్‌లో మాత్రం మత సంస్థగా ముద్రపడింది. కాదు కాదు.. అలా ముద్ర వేసింది బంగ్లాదేశ్ ప్రభుత్వం. ఇస్కాన్ అధికారిక లెక్కల ప్రకారమే ఆ సంస్థ కార్యకలాపాలు 150 దేశాల్లో ఉన్నాయి. మరి ఆ 150 దేశాల్లో ఎక్కడా ఈ సంస్థపై మత సంస్థ ముద్ర పడలేదు. ఆధ్యాత్మిక కేంద్రంగా మాత్రమే ఉంది. బంగ్లాదేశ్ ప్రభుత్వ చర్యలను ప్రపంచంలోని యావత్తు హిందూ సమాజం తీవ్రంగా తప్పుపడుతోంది. ఇక.. చిన్మయ్ కృష్ణ దాస్ అరెస్టుపై భారత ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలు అచ్చం పాకిస్థాన్‌లా కనిపిస్తున్నాయని కేంద్రంలోని అధికార పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బంగ్లాదేశ్‌లో పరిస్థితులను మోదీ సర్కారు ఎప్పటికప్పుడు పరిశీలిస్తోంది. చిన్మయ్ అరెస్టు పరిణామాలను తెలుసుకుంటోంది.

ఆందోళన కలిగించే విషయం ఏంటంటే.. బంగ్లాదేశ్‌లో భారత్‌పై వ్యతిరేకత పెంచే కుట్రలు జరుగుతున్నాయి. ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహిస్తూ.. బంగ్లాదేశ్‌ను మరో పాకిస్థాన్‌లా మార్చేస్తున్నారు. హిందూ దేవాలయాలపై దాడులు చేస్తున్నారు. ఆ దేశంలో నిత్యం ఏదో ఒక చోట హిందువులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. నిషేధిత ఉగ్రవాద సంస్థ బంగ్లాదేశ్ జమాతే ఇస్లామీ.. మహ్మద్ యూనస్ ప్రభుత్వంలో మళ్లీ రెచ్చిపోతోంది. ఈ ఉగ్రవాద సంస్థకు పాకిస్థాన్ అండగా నిలుస్తోందన్న వాదనలూ ఉన్నాయి. బంగ్లాదేశ్‌లో అరాచకాన్ని ప్రోత్సహించి.. మతం పేరిట మారణహోమానికి తెరలేపారు. మొత్తంగా ఆ దేశంలో మైనారిటీలపై వ్యతిరేకత పెరుగుతోంది. దీని వెనుక భారీ కుట్ర ఉందని స్పష్టంగా అవగతమవుతోంది. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని తొలగించి.. ఇస్లామిక్ షరియత్ పాలన సాగించాలన్న వ్యూహమేనని అర్థం అవుతోంది. ప్రస్తుత పరిస్థితి ఇలాగే కొనసాగితే.. బంగ్లాదేశ్ మరో ఉగ్రవాద దేశంగా మారటం ఖాయం. ఇది భారత్‌కు పక్కలో బళ్లెం మాదిరే.

పసిఫిక్ కూటమిలో బంగ్లాదేశ్‌ను భాగం చేసుకొని లబ్ధి పొందాలని అమెరికా బైడెన్ సర్కారు భావించింది. కానీ అందుకు హసీనా ఒప్పుకోలేదు. దీంతో ఆమెపై కక్ష కట్టి అమెరికానే.. మహ్మద్ యూనస్‌ను ఎగదోసి ఈ అల్లర్లకు తెర లేపిందన్న వాదనలూ బలంగా వినిపిస్తున్నాయి. అయితే.. యూనస్ ఆగడాలకు ట్రంప్ గెలుపు అడ్డు పడుతుందని అనిపిస్తోంది. ఎందుకంటే ట్రంప్ ఓడిపోవాలని కోరుకున్న వ్యక్తుల్లో యూనస్ పేరు ప్రముఖంగా ఉంటుంది. ఈ విషయాన్ని ట్రంప్ కూడా బాహాటంగా తెలిపారు. ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవి చేపట్టాక.. తన పని పడతారని యూనస్‌కూ తెలుసు. ఆలోగా.. మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని అరాచకం సృష్టించేందుకు యూనస్ పావులు కదుపుతున్నాడు. 1930ల్లో బంగ్లాదేశ్‌లో 30 శాతానికిపైగా ఉన్న హిందువులు.. ఇప్పుడు 8 శాతానికి పడిపోయారంటే అక్కడ ఏం జరగుతుందన్నది గణాంకాల్లోనే స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటికైనా ఈ అరాచకాన్ని భారత ప్రభుత్వం అడ్డుకొని హిందువుల రక్షణకు చర్యలు చేపట్టాలి.



నక్షత్రం.. దైవ బలం

మనకి మొత్తం 27 నక్షత్రాలు ఉంటాయి. ఒక్కో నక్షత్రాన్ని బట్టి దానికి అధిపతి.. అదిదేవత ఉంటారు.

అశ్విని – కేతువు అధిపతి – అదిదేవత గణపతి
భరణి – శుక్రుడు అధిపతి – అదిదేవత మహాలక్ష్మీదేవి
కృతిక – సూర్యుడు అధిపతి – అదిదేవత శివుడు
రోహిణి – చంద్రుడు అధిపతి– అదిదేవత దుర్గాదేవి
మృగశిర – కుజుడు అధిపతి – అదిదేవత విష్ణువు
ఆరుద్ర – రాహువు అధిపతి – అదిదేవత సుబ్రహ్మణ్యస్వామి
పునర్వసు – గురువు అధిపతి – అదిదేవత దత్తాత్రేయ స్వామి
పుష్యమి – శని అధిపతి – అదిదేవత శివుడు
ఆశ్లేష – బుధుడు అధిపతి – అదిదేవత విష్ణువు
మఖ – కేతువు అధిపతి – అదిదేవత గణపతి
పుబ్బ – శుక్రుడు అధిపతి – అదిదేవత మహాలక్ష్మి
ఉత్తర – సూర్యుడు అధిపతి – అదిదేవత శివుడు
హస్త – చంద్రుడు అధిపతి – అదిదేవత దుర్గాదేవి
చిత్త – కుజుడు అధిపతి – అదిదేవత విష్ణువు
స్వాతి – రాహువు అధిపతి – అదిదేవత సుబ్రమణ్యస్వామి
విశాఖ – గురువు అధిపతి – అదిదేవత దత్తాత్రేయస్వామి
అనురాధ – శని అధిపతి – అదిదేవత శివుడు
జ్యేష్ట – బుధుడు అధిపతి – అదిదేవత విష్ణువు
మూల – కేతువు అధిపతి – అదిదేవత గణపతి
పూర్వాషాడ – శుక్రుడు అధిపతి – అదిదేవత మహాలక్ష్మి
ఉత్తరాషాడ – సూర్యుడు అధిపతి – అదిదేవత శివుడు
శ్రవణ – చంద్రుడు అధిపతి – అదిదేవత దుర్గాదేవి
ధనిష్ట – కుజుడు అధిపతి – అదిదేవత విష్ణువు
శతభిష – రాహువు అధిపతి – అదిదేవత సుబ్రహ్మణ్యస్వామి
పూర్వభద్ర – గురువు అధిపతి – అదిదేవత దత్తాత్రేయస్వామి
ఉత్తరాభాద్ర – శని అధిపతి – అదిదేవత శివుడు
రేవతి – బుధుడు అధిపతి – అదిదేవత విష్ణువు

ధర్మ పరిరక్షణే ధ్యేయంగా..
సంస్కృతిని కాపాడే లక్ష్యంగా..
మన ఔన్నత్యాన్ని పెంచేలా..
మన ఔచిత్యాన్ని చాటేలా..
తెలుగు చరిత్రలోనే తొలిసారి..
ధర్మం కోసం అక్షర తపస్సు చేస్తూ..
తెలుగు ప్రజల కోసం వస్తున్నది..

"ఋషి తెలుగు దినపత్రిక"

'కురుక్షేత్రం' అన్న పేరుతో..
సంపాదకీయాన్ని తీసుకొస్తున్నది
ఆసక్తి కలిగిన రచయితలు..
ధర్మ పరిరక్షకులు..
ఈ అక్షర యజ్ఞంలో
పాలుపంచుకోవాలని విజ్ఞప్తి.
కురుక్షేత్రం పేజీ కోసం తమ
వ్యాసాలు పంపి
మరింత మందికి జ్ఞానాన్ని
ప్రసాదించాలని వినతి.

కాపాడుకుందాం
**మన దేశాన్ని!
మన ధర్మాన్ని!!**

ఎవరీ గణపతి?

ప్రపంచంలో తొలి సర్జన్ ఎవరు?
చనిపోయిన వాళ్లను బతికించటం సాధ్యమేనా?
ప్లాస్టిక్ సర్జరీ అతిపురాతనమైనదేనా?
వినాయకుడి సృష్టి వెనుక రహస్యం ఏమిటి?
తొలిపూజలు గణేశుడితే ఎందుకు?

కోవెల సంతోష్ కుమార్
ప్రముఖ సీనియర్ జర్నలిస్టు

(సేకరణ: దేవ రహస్యం)

మనిషి శరీరం.. ఏనుగు తల.. బానపొట్ట, వేటంత చెవులు.. భారీ కాయానికి చిన్నారి చిట్టెలుక వాహనం.. వింత రూపం,, అంతకంటే వింతైన వాహనం.. ఇలలో తొలి పూజలందుకునే పరమేష్టి, సకల విఘ్నాలను సమూలంగా హరించేసే పరమాత్మ.. వినాయకుడు.. గణేశుడు, గణపతి, విఘ్నేశ్వరుడు,, పేర్లు సహస్రం., ఒకటే రూపం.. అదీ విచిత్ర రూపం.. ప్రాణం పోసుకున్న వెంటనే ఉసురు పోయిన రూపం.. ఏనుగు తలతో దైవత్వం పొందిన రూపం.. ఇదంతా ఎలా సాధ్యమైంది? సైన్స్కు, మెడికల్ సైన్స్కు అందని పరిజ్ఞానమా? లేక పుక్కిటి పురాణమేనా? దీని వెనుక కారణమింకేదైనా ఉందా? అందరికీ తేలిగ్గా అందుబాటులో ఉండే దేవుడు గణనాథుడు.. ఇవాల్టి యూత్కు ఎంతో ఇష్టమైన దైవం వినాయకుడు.. గాళ్స్కి మరింత లవ్లీ గాడ్ గణేశ.. మరిలాంటి దేవుడు బేసిగ్గా ఏనుగు ఆకారంలో ఎందుకు ఉన్నాడు? తల్లి పార్వతీదేవి నలుగుపిండితో చేసి ప్రాణం పోసిన బాలుడి తల నరికి ఏనుగు తలను శివుడు పెట్టి అతికించాడన్నది కథనం.. మామూలుగా అయితే అది సాధ్యమయ్యే పనేనా? ఏమిటీ సీక్రెట్.. వాట్ ఈజ్ ది లాజిక్? అంటే అన్నారు కానీండి.. హిందూ దేవతలందరికీ అందమైన రూపాలు ఉన్నాయి.. అంతకంటే అందమైన వాహనాలూ ఉంటాయి, క్షణాల్లో ఎక్కడికైనా తీసుకెళ్లే ఫెసిలిటీలూ ఉన్నాయి. కానీ, వినాయకుడికి మాత్రం చిట్టెలుకే వాహనం, ఎందుకిలా? మనందరి తొలిపూజలను అందుకుంటాడే.. మనకు ఎలాంటి అడ్డంకులు ఎదురుకాకుండా చూస్తాడే.. అలాంటి దేవుడి విషయంలో ఏమిటిది? శాస్త్ర సాంకేతికతకు, పరిజ్ఞానానికి ఇది అసంభవమైన విషయం., కానీ, ఎలాంటి ఆధారం లేకుండా, లాజిక్స్ ఇన్ని కథలు ఎలా పుట్టాయి? పార్వతీదేవి తాను నలుగు పిండితో బొమ్మనుచేసి ప్రాణంపోసింది, ఆ బాలుడు అమ్మ స్నానం చేస్తుంటే ఎవరూ లోపలికి వెళ్లకుండా బయట కాపలా ఉన్నాడు.. చివరకు పరమేశ్వరుణ్ణి అడ్డగించాడు. ఆయనేమో ఈ పిల్లోడి తల నరికేశాడు., అదేమిటని తల్లి ఏడిస్తే సేవకులను పంపించి ఏనుగు తలను తెప్పించి అతికించాడు. ఒకసారి తల నరికిన తరువాత మరో జీవి తలను తెచ్చి అతికించి ప్రాణం పోయటం సాధ్యమేనా? ఒక మనిషి గుండెను మరో మనిషి గుండెకు అమర్చటం మనకు తెలుసు, శరీరంలోని వివిధ భాగాలను ఒక జీవిలోంచి మరో జీవికి మార్చి అమర్చటమూ తెలుసు, కానీ, ఏకంగా విగతజీవుని తిరిగి బతికించటం కోసం తలల ట్రాన్స్ప్లాంటేషన్ జరిగింది. అంటే విశ్వంలో తొలి సర్జరీ చేసింది ప్రకృతిలో మమేకమైన ఈశ్వరుడు. ప్రపంచానికి తొలి కంటి ఆపరేషన్ చేసిన శుక్రుడి గురించి విన్నాం. ఇది చరిత్ర, అలాగే పౌరాణిక గాథల్లో ఉన్న గణపతి కథలోని రహస్య కథాకథనం భారతదేశంలో వైద్య శాస్త్రపు మూలాలను గురించి సంకేతప్రాయంగా చెప్పటమే. గజాననునికి గజముఖం ఉండటం వెనుక అర్థం ఇంకేముంది? హిందూ మైథాలజీలో పేర్కొన్న కథలన్నింటి వెనుక మన సమాజానికి అందుబాటులో ఉండే సైంటిఫిక్ రీజన్స్ అన్నీ ఉన్నాయి, కుండలినీ శక్తి స్వరూపుడైన మహాగణపతి సూచించే పరమార్థం వేరే వుంది. దేవుడు లేడని గుడ్డిగా వాదించేవారికి, ఉన్నాడని విశ్వాసంతో ఆరాధించే వారికీ అంతుపట్టని రహస్యార్థాన్ని గణపతి తానే విప్పి చెప్తున్నాడు..

...మిగతాది రేపటి సంచికలో

OWNED, PUBLISHED AND PRINTED BY **TIRUMALASHETTY RAMACHANDRA RAO**, PRINTED AT VAIBHAV ART PRINTERS, #11-5-419, RED HILLS, LAKADIKAPOOL, HYDERABAD500004, TELANGANA, PUBLISHED AT 6-1-628/4/7, MARKET ROAD, KHIRATABAD, HYDERABAD-4, TELANGANA EDITOR : **BOMMAKANTI SHRAVAN KUMAR**, RNI REGD NUMBER: APTEL/2008/26409, CELL: 9666711515, EMAIL: rhushinews@gmail.com